


## అలిగి వెళ్లిపోయిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

ఉమ్మడి జిల్లాలో కొనసాగిన మంత్రుల పర్యటన
మంత్రి గైర్హాజరుపై చర్చనీయాంశం

2లో...


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 31, జూలై 2025 16 పేజీలు


స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చి శాసనసభలో ఆమోదం తెలిపింది. బీసీలకు ఇచ్చిన మాట నిలుపుకుంది. కానీ కేంద్ర ప్రభుత్వం బిల్లు ఆమోదానికి అనుమతి ఇవ్వాల్సి ఉంది. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. సెప్టెంబర్ 30 లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో బీసీ రిజర్వేషన్ల బిల్లు త్వరగా ఆమోదించేందుకు రాష్ట్ర ప్రభుత్వము చర్యలు చేపట్టింది. ఈ క్రమంలోనే ఈనెల 28న జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఆందోళన కార్యక్రమం కార్యాచరణను ప్రకటించింది. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, బీసీ సంఘాల నేతలు ఢిల్లీ తరలి వెళ్ళి ఆందోళన చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు.

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)




2 లో..

## బీసీ బిల్లు ఆమోదం కోసం...

# ఆందోళన

### కార్యాచరణ ప్రకటించిన కాంగ్రెస్

- ఢిల్లీకి తరలేందుకు సిద్ధమవుతున్న బీసీలు
- 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడమే కాంగ్రెస్ లక్ష్యం
- అందరి మద్దతు కూడగడుతున్న ప్రభుత్వం
- కోర్టును గడువు కోరే యోచనలో ప్రభుత్వం
- బిజెపి నేతలు సహకరించాలంటున్న బీసీ సంఘాలు
- బీసీ గర్జనకు బి ఆర్ఎస్ నిర్ణయం

- ఇప్పట్లో అమ్మా హస్తం పునరుద్ధరించేరా
- రేషన్ అంటే బియ్యం ఒక్కటేనా
- సబ్సిడీపై నిత్యవసర సరుకులు అందించలేరా
- ప్రజా పంపిణీలో నిత్యవసర సరుకులు అందించాలని ప్రజల డిమాండ్



2 లో..

# ఉట్టి బియ్యమేనా?

## ఉప్పులు, పప్పులు ఇవ్వరా..

పేదోళ్ల కడుపు నింపేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పంపిణీ వ్యవస్థ కేవలం బియ్యం ఇవ్వడానికే పరిమితమా.. రేషన్ షాపుల్లో సబ్సిడీపై నిత్యవసరుకులను అందజేస్తామన్న ప్రభుత్వ హామీ నెరవేర్చరా.. రేషన్ షాపులు అంటే బియ్యం కొట్టుగానే మారుస్తారా అంటూ జిల్లా ప్రజలు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.

ప్రభాతవార్త - భువనగిరి

సంపన్నులు తినే సన్న బియ్యంను సమాన్య పేద కుటుంబాలకు అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం ఎంతో గొప్పదైనప్పటికీ నిత్యవసర వస్తువులు ప్రజా పంపిణీ దుకాణాల ద్వారా చెయ్యకుండా కేవలం రేషన్ బియ్యం పంపిణీకే రేషన్ డీలర్లు పరిమితం అవుతున్నారు. పల్లెంలోని అన్నం ముద్ద నోట్లోకి దిగాలంటే ఇతర నిత్యవసర వస్తువులు సైతం రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. 2013లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం కిరణ్‌కుమార్‌రెడ్డి సారథ్యంలో దేశంలోనే తొలి సారిగా 9 సరుకులతో కూడిన అమ్మా హస్తం

# అర్హులందరికీ రేషన్ కార్డులు

### ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య




2వ పేజీలో..

గుండాల ,జులై 30 ప్రభాతవార్త: ప్రతి పేదవారికి రేషన్ కార్డు ద్వారానే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని, తదనుగుణంగా ప్రభుత్వం గొప్ప ఆలోచనతో నూతన రేషన్ కార్డులు ప్రారంభించడం జరిగిందని ప్రభుత్వ విప్ , ఆలేరు



### సామాజిక భద్రతా పథకాల్లో ప్రజలు భాగస్వామ్యులు కావాలి

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ డైరెక్టర్ చిన్మయ్ కుమార్

2లో..




## బిల్లు ఆమోదానికై ఆందోళన

### (మొదటి పేజీ తరువాయి..)

అవసరమైతే ఇండియా కూటమి ఎంపీలను సైతం మద్దతు తీసుకొని ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నారు. రాష్ట్ర క్యాబినెట్ సుదీర్ఘ చర్చల అనంతరము ఆందోళన కార్యక్రమం కార్యచరణ ప్రకటించింది. బీసీ సంఘాలన్నీ ఈ ఆందోళనకు మద్దతు తెలుపుతున్నాయి. అధికార పార్టీ మంత్రులు ఎమ్మెల్యేలతో పాటు బీసీ సంఘాల నేతలు కూడా ఢిల్లీ వెళ్లేందుకు సమాయత్తమవుతున్నారు. ఆగస్టు 5 నుంచి 7 వరకు మూడు రోజులపాటు ఢిల్లీలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని బీసీ సంఘాల నేతలు ఆందోళనలో పాల్గొనేందుకు సిద్ధమవుతున్నారు. పార్టీలకు అతీతంగా బీసీలంతా కథం తొక్కనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలంటే రిజర్వేషన్లను సాధించుకోవాలి. వచ్చిన అవకాశాన్ని చేజార్చుకోకుండా ఉండేందుకుగాను కాంగ్రెస్ ప్రకటించిన కార్యాచరణ ప్రకారం ఢిల్లీ చేరేందుకు సన్నాహాలు ప్రారంభించారు. బీసీల రిజర్వేషన్ల సమస్య ప్రభుత్వానికి సవాల్ గా మారింది. ఆగస్టు 5న పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ ఎంపీలతో వాయిదా తీర్మానం చేయనున్నారు. ఆగస్టు 6న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు బీసీ సంఘాల నేతలు చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించి జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపట్టనున్నారు. ఆగస్టు 7న రాష్ట్రపతితో సమావేశమై బిస్ రిజర్వేషన్ల పెంపు బిల్లుల ఆమోదానికై విన్నవిస్తారు. పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో బీసీల రిజర్వేషన్లకు సంబంధించి కాంగ్రెస్ ఎంపీల ద్వారా వాయిదా తీర్మానము ఇవ్వాలని తీర్మానించారు. బీసీలు సుదీర్ఘ పోరాటం చేసి 42 శాతం రిజర్వేషన్లు సాధించుకున్నారు. విద్యా, ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రతిపాదించిన రెండు బిల్లులను గత మార్చి 17న రాష్ట్ర శాసనసభ, మార్చి 18 న శాసనమండలి ఆమోదించాయి. ఈ రెండు బిల్లులను మార్చి 22న రాష్ట్ర గవర్నర్ ఆమోదం కోసం ప్రభుత్వం పంపించింది. ఆ తర్వాత మార్చి 30న రాష్ట్రపతి ఆమోదానికి పంపారు. నాలుగు మాసాలైనా ఈ బిల్లులపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో ఇక కాంగ్రెస్ ఆందోళన కార్యక్రమానికి కార్యాచరణ రూపొందించింది. స్థానిక సంస్థల ఎన్నికలు బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లుతో ముడిపడి ఉండటంతో ఇక కేంద్రంపై ఒత్తిడి తేక తప్పడం లేదు. రిజర్వేషన్లు కూడా త్వరలోనే ప్రకటించాల్సి ఉంది. రాష్ట్రపతి బిల్లు ఆమోదిస్తేనే రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయటము ఆ తర్వాత ఎన్నికలు నిర్వహించేందుకు అవకాశం ఉంటుంది. ఆగస్టు 7న ఆందోళన కార్యక్రమాలు ముగియగానే మరోసారి క్యాబినెట్ సమావేశం నిర్వహించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోనుంది. అవసరమనుకుంటే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి కొంత గడువు ఇవ్వాలని కోర్టును కోరేందుకు ప్రభుత్వము యోచిస్తుంది. బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం తెలపటంలో జాప్యం జరిగితే సెప్టెంబర్ 30 లోపు ఎన్నికలు నిర్వహించేందుకు సాధ్యపడకపోతే ప్రభుత్వం కోర్టును గడువు కోరే యోచనలో ఉంది. బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదానికై రాష్ట్రంలోని కేంద్ర మంత్రులు సహకరించాలని కేంద్ర ప్రభుత్వంతో చర్చించి సమస్య పరిష్కారానికి మార్గం సుగమం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం, బీసీ సంఘాల నేతలు కోరుతున్నారు. రాష్ట్రంలో ఇరువురు కేంద్ర మంత్రులు రాజ్యసభ సభ్యులు, బిజెపి ఎమ్మెల్యేలు ఉన్నందున రిజర్వేషన్ల బిల్లు ఆమోదానికి చొరవ చూపాలంటున్నారు. విమర్శలు మాని సమస్య పరిష్కారానికి సహకరించాలంటున్నారు. కాగా బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ తో భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఆగస్టు 8న కరీంనగర్లో బీసీ గర్జన నిర్వహించేందుకు ఆ పార్టీ నిర్ణయించింది. ఈనెల 29న హైదరాబాదులోని తెలంగాణ భవన్లో బీసీ నాయకులంతా సమావేశమై నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఢిల్లీ స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు భారత రాష్ట్ర సమితి సమాయత్తమవుతుంది. బీసీలకు 42!! రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని భారత రాష్ట్ర సమితి నాయకులు డిమాండ్ చేస్తూ త్వరలో టిఆర్ఎస్ బీసీ ప్రతినిధులు ఢిల్లీకి వెళ్లి రాష్ట్రపతిని కలవనున్నారు. బీసీలకు పూర్తి మద్దతు ఇస్తూ తమ వంతు కృషి చేస్తామని టిఆర్ఎస్ నాయకులు అంటున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి కూడా భారత రాష్ట్ర సమితి బీసీ నేతలు ఢిల్లీ వెళ్లి రాష్ట్రపతిని కలిసేందుకు సిద్ధమవుతున్నారు. ఒకవైపు బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదానికి ప్రభుత్వము కేంద్రంపై ఒత్తిడి తెస్తుండగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లలో అధికార యంత్రాంగం నిమగ్నమైంది. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఏర్పాట్లు ప్రారంభించింది. ఇప్పటికే పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. ఒకే వార్డులో కుటుంబ సభ్యుల ఓట్లు అన్ని ఉండేవిధంగా ఓటర్ల జాబితాలను రూపొందిస్తున్నారు. బ్యాలెట్ పేపర్లు ప్రింటింగ్ చేయిస్తున్నారు. ఎన్నికల సిబ్బంది నియామకం పై దృష్టి సారించారు. సర్పంచులు, జడ్పీ, జడ్పిటిసి, ఎంపిటీసీల స్థానాలను ఖరారు చేస్తూ ప్రకటించారు. ముందుగా ఎంపిటీసీ, జడ్పిటిసి ఎన్నికలు నిర్వహించనున్నారు. ఆ తర్వాతే సర్పంచ్ ఎన్నికలు జరిగే అవకాశం కనిపిస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి పదవులను పొందాలని బీసీలు ఎంతో ఆశతో ఉన్నారు. 42 శాతం రిజర్వేషన్లు ఎన్నికల్లో అమలు జరగకపోతే మరో ఐదు ఆరు సంవత్సరాలు వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఈ క్రమంలోనే 42!! రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు జరిగేలా పోరుకు సిద్ధమవుతున్నారు.

## ఉట్టి బియ్యమేనా..!?

### (మొదటి పేజీ తరువాయి..)

పథకాన్ని ప్రారంభించారు. దీంతో రేషన్ కార్డు లబ్దిదారులకు రూ.185లకే కిలో కిందిపప్పు, లీటర్ పామ్ ఆయిల్, కిలో పిండి. కిలో గోదుమలు, అరకిలో పంచదార, కిలో ఉప్పు, కారంపొడి, అరకిలో చింతపండు, వంద గ్రాముల పసుపు పొడి అందేవి, బయటి మార్కెట్‌లో ఈ సరులకు కొనాలంటే అప్పట్లో రూ.292లు చెల్లించాల్సి వచ్చేది. అదే రేషన్ దుకాణాల్లో కేవలం రూ.185లకే పంపిణీ చేస్తుండటంతో ఒక్కో రేషన్ కార్డు లబ్దిదారుడికి రూ.107 రాయితీ లబించినట్లైంది. ఇంతటి ప్రయోజనకరమైన అమ్మా హస్తం పథకాన్ని అనతి కాలంలోనే మంగళం పాడటంతో నిత్యవసర సరులకు పల్లె పేద ప్రజానికానికి అందని ద్రాక్షాగా మారాయి. ప్రస్తుతం రేషన్ కార్డుల పంపిణీ ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం చేపడుతున్నా రేషన్ షాపుల్లో కేవలం బియ్యం పొందడంతో పాటు ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను పొందడానికి గుర్తింపు కార్డుగా రేషన్ కార్డు మారింది. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మా హస్తం పథకాన్ని తిరిగి పునరుద్దరించడంతో పాటు మరిన్ని సరుకులను జోడించి ప్రజలకు అందుబాటులోనే రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరుకులను పంపిణీ చేస్తామన్న హామీ 20 నెలలు గడిచిపోతున్నా కార్యరూపం దాల్చడం లేదు. రూ.కోట్లు వెచ్చించి ప్రజా పంపిణీ వ్యవస్థను సమూల మార్పుల వైపు రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు కన్పిస్తున్నా రేషన్ దుకాణాల్లో మాత్రం కేవలం బియ్యం పంపిణీ మాత్రమే జరుగుతుండటంతో సామాన్య పేద ప్రజానికం ప్రభుత్వ ప్రకటనపై ఒకింత అసంతృప్తితోనే ఉన్నారు. గత 12 ఏళ్ల క్రితం పేదోళ్ల జీవనోపాధిని దృష్టిలో పెట్టుకుని అంకురార్పన చేసిన అమ్మ హస్తం పథకాన్ని నేడు సహచర మంత్రులతో తిరిగి పున ప్రారంభించాలని జిల్లా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో 2122 రేషన్ షాపుల ద్వారా సుమారుగా ప్రతి నెల 20 వేల మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యంను ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ జరుగుతుంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 515 రేషన్ షాపుల ద్వారా మొత్తం 218963 బిపిఎల్ కార్డులకు గాను 4505.932 మెట్రిక్ టన్నుల బియ్యంను పంపిణీ చేస్తున్నారు. అలాగే సూర్యాపేట జిల్లాలో 610 షాపులు ఉండగా వాటి పరిధిలో మొత్తం 326057 బిపిఎల్ కార్డులకు గాను 6255.312 మెట్రిక్ టన్నుల బియ్యంను పంపిణీ చేస్తున్నారు. నల్లగొండ జిల్లాలో 997 షాపులు ఉండగా వాటి పరిధిలో మొత్తం 484210 బిపిఎల్ కార్డులకు గాను 9572.956 మెట్రిక్ టన్నుల బియ్యంను పంపిణీ జరుగుతుంది. ప్రజల ఆకాంక్షల మేరకు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన అమ్మా హస్తం పథకాన్ని పునరుద్దరణ చేసి నిత్యవసర సరుకులనే పేదోళ్ల ధరికి చేర్చేలా ఏ మేరకు చొరవ చూపుతారో వేచి చూడాల్సిందే.

## అలిగి వెళ్లిపోయిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

### ఉమ్మడి జిల్లాలో కొనసాగిన మంత్రుల పర్యటన

### మంత్రి గైర్హాజరుపై చర్చనీయాంశం

భువనగిరి – ప్రభాతవార్త

నిర్దేశించిన సమయానికి ఎయిర్‌పోర్టుకు రాలేదని అలిగిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జిల్లా పర్యటనకు రాకుండానే వెళ్లిపోయారు. షెడ్యూల్ ప్రకారం ఉదయం 9 గంటలకే బేగంపేట ఎయిర్ పోర్టుకు ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జ్ మంత్రి అడ్లురి లక్ష్మణ్‌తో కలిసి రాష్ట్ర రోడ్లు రవాణా శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. ఉదయం 10 గంటల వరకు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రాకపోవడంతో అలకతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెనుదిరిగి వెళ్లిపోయారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన మంత్రితో పాటు సొంత జిల్లా అయిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి లేకుండానే మంత్రుల పర్యటన కొనసాగడంతో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వెంకట్‌రెడ్డి గైర్హాజరు కావడంతో కట్టంగూరు, భూదాన్‌పోచంపల్లి, ఆలేరు మండల కేంద్రాల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న రేషన్ కార్డుల పంపిణీలో మంత్రి వెంకట్‌రెడ్డి లేకుండానే కొనసాగడంతో ఆయన అభిమానులు కొంత నిరుస్సాహానికి లోనైయ్యారు. గతంలో ఎన్నడూ లేని విధంగా జిల్లాకు సంబంధించిన మంత్రి పాల్గొనకుండానే అధికారిక కార్యక్రమాలను నిర్వహించడం రాజకీయ చర్చకు కేంద్ర భిందువుగా మారింది. దీంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మరోసారి కోమటిరెడ్డి గైర్హాజరు, మంత్రుల పర్యటనపై హాట్ టాపిగ్‌గా మారింది. ఈ పరిస్థితి ఎప్పుడు, ఎటువైపు దారి తీస్తుందో తెలియని గందరగోళ పరిస్థితులు కొట్టొచ్చినట్లు కన్పిస్తుంది.

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### (మొదటి పేజీ తరువాయి..)

శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు.బుధవారం గుండాల మండల కేంద్రంలో అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు ప్రభుత్వ విప్ ,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావుల తో కలసి లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ , ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ... ప్రజా పాలనలో భాగంగా అర్హులైన లబ్దిదారులకు 6 కిలోల చొప్పున తెల్ల రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం ఇచ్చే కార్యక్రమం ప్రజా ప్రభుత్వం చేపట్టిందన్నారు. గత ప్రభుత్వంలో దొడ్డు బియ్యంతో పేద వారు అన్నం తినకుండా బియ్యం దళారులకు అమ్ముకునేవారని,ప్రజా ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి గొప్ప ఆలోచన మేరకు పేదవారు కడుపునిండా అన్నం తినాలనే సంకల్పనతో ముఖ్యమంత్రి ఏ బియ్యం తింటున్నారో అదే బియ్యం ప్రతి పేదవారు సన్న బియ్యంతో కడుపునిండా తినాలనే గొప్ప కార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు. అర్హులైన లబ్ధిదారులు ఎవరైనా దరఖాస్తు చేసుకోకపోతే మీసేవ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు .గత ప్రభుత్వంలో కొత్తగా పెళ్లయిన, పిల్లలు పుట్టిన వారిని రేషన్ కార్డులు చేర్చాలంటే అనుమతించలేదని ,ఈ ప్రభుత్వం వచ్చినాక రేషన్ కార్డులో లబ్ధిదారులు నమోదుకు నిరంతర ప్రక్రియగా చేపట్టామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకానికి తెల్ల రేషన్ కార్డు అవసరమని ఆలోచించి ,ప్రతి పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా నూతన రేషన్ కార్డులు పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. పేదవారి సొంతింటికల నెరవేర్చేందుకు అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ..రేషన్ కార్డ్ తీసుకోవడం పేదల కల అని ,గత 10 సంవత్సరాల నుండి ఎదురుచూసిన వారి కల నెరవేరిందన్నారు.ఇది నిరంతర ప్రక్రియన ని, ఎవ్వరు అధైర్య పడవద్దన్నారు. ప్రతి పథకానికి రేషన్ కార్డు అర్హత అని ,ప్రభుత్వం ప్రతి పథకానికి మహిళలకు ప్రాధాన్యం చేసుకొని అమలు చేస్తోందన్నారు.గుండాల మండలంలో కొత్తగా 512 రేషన్ కార్డులు మంజూరు అయ్యాయన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయినవారు తమ ఇండ్లు త్వరగా పూర్తి చేయాలని సూచించారు.ఇప్పటి వరకు ఇంకా నిర్మాణాలు ప్రారంభించని వారు ఆగష్టు మొదటి వారంలో త్వరగా మొదలు పెట్టాలన్నారు.కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారిని రోజా రాణి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనెమంతల విమల వెంకటేశ్వర్లు, ఎమ్మార్వో లు హరికృష్ణ ,జ్యోతి, ఎండిఓ దేవేందర్ రావు, సింగిల్ విండో చైర్మన్ లింగాల బిక్షం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరసరపు యాదగిరి గౌడ్ ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏలూరు రామ్ రెడ్డి తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సామాజిక భద్రతా పథకాల్లో ప్రజలు భాగస్వామ్యులు కావాలి

బొమ్మలరామారం జూలై 30 ప్రభాతవార్త

ప్రజా సంక్షేమాన్ని ఉద్దేశించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సామాజిక భద్రతా పథకాలను ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ బ్యాంకుల ఖాతా ఉండడం ద్వారా సామాజిక పథకాలు పొందగలుగుతారని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ డైరెక్టర్ చిన్మయ్ కుమార్ అన్నారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో కెనరా బ్యాంకు వారి సౌజన్యంతో జిల్లా లీడ్ బ్యాంక్, సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత జన సురక్ష ఇన్సూరెన్స్ పథకాల పై అవగాహన కార్యక్రమంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జిఎం ఎం.సుప్రభాత్, ఏజిఎం లక్ష్మీ శ్రావ్య లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్యాంకుల ద్వారా అందించే సామాజిక భద్రతా పథకాలు ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ బ్యాంకుల ద్వారా చిన్న మొత్తాలను పొదుపు చేయడం అలవాటు చేసుకుంటే భవిష్యత్ అవసరాలు తీర్చడానికి ఉపయోగపడతాయని అన్నారు. కుటుంబానికి సంబంధించిన ఆర్థిక ప్రణాళిక తయారు చేసుకోవడం, పొదుపు లను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గుర్తింపు పొందిన బ్యాంకుల్లోనే దాచుకోవాలని, ఆర్థిక క్రమశిక్షణతో క్రెడిట్ స్కోర్ పెంచుకోవాలని, రుణాలను బ్యాంకుల్లోనే తక్కువ వడ్డీకే పొందే అవకాశాలు ఉన్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే సామాజిక భద్రతా పథకాలైన ప్రధానమంత్రి సురక్ష బీమా, జీవన్ జ్యోతి, సుకన్య సమృద్ధి యోజన పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సైబర్ మోసాల ద్వారా ఖాతాదారులు ఎక్కువగా నష్టపోతున్నారని ,సైబర్ మోసాలపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం జన సురక్ష భద్రత ఇన్సూరెన్స్ పథకాల కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం జన సురక్ష పథకాలను నమోదు కార్యక్రమాన్ని పరిశీలించి ప్రజలతో పథకాలపై అవగాహన అంశాలను చర్చించారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ జిఎం కె. కృష్ణ శర్మ, ఎస్బిఐ ఏజీఎం సతీష్, టిజిబి ఆర్ ఎం ఆశలత, ఎల్ డి ఎం శివరామకృష్ణ, ఎస్ఎస్టి సిఎఫ్ఎల్ పిడి వి. ఆంజనేయులు, అడిషనల్ డి ఆర్ డి ఓ జంగారెడ్డి, డిపిఎం ప్రభాకర్, పిఎసిఎస్ చైర్మన్ గూదే బాల నర్సయ్య, ఎంపీడీవో రాజా త్రివిక్రమ, ఏపిఎం రమణ, ఎస్ ఎస్ టి సి ఎఫ్ ఎఫ్ ఎల్ స్టేట్ కోఆర్డినేటర్ అశోక్, డిస్టిక్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, మండల మహిళా సమాఖ్య స్వప్న, మండల సిబిఐ,టిజిబి బ్యాంకు మేనేజర్లు అంజన్ కుమార్, పి.శిల్ప, కీసర ఆర్థిక అక్షరాస్యత కేంద్రం మండల కోఆర్డినేటర్ ఎల్లబోయిన విశ్వనాథ్, నాగరాజ్, కౌన్సిలర్లు ఉమ,భాను, నవీన్, బ్యాంక్ సిబ్బంది శ్రీధర్, నరేష్, బ్యాంక్ కరస్పాండెంట్లు,మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

## వెలిమినేడు పిఏసిఎస్ లో బ్లాక్ మార్కెట్

## యూరియా దందాపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలి

### మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**చిట్యాల, జులై 30, ప్రభాతవార్త** మండలంలోని వెలిమినేడు పిఏసిఎస్ లో బ్లాక్ మార్కెట్ యూరియా దందాపై పూర్తి స్థాయి విచారణ చేపట్టి, బాధ్యులను తక్షణమే సస్పెండ్ చేయాలనీ నకిరేకల్ మాజీ శాసనసభ్యుడు చిరుమర్తి లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం చిట్యాలలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా వెలిమినేడు పిఏసిఎస్ లో అనేక అవకతవకలు జరిగినట్లు ఆయన ఆరోపించారు. చైర్మన్ సొసైటీని బ్రష్టు పట్టించారని, కమిషన్ల దందా కోసమే ఈ దారుణానికి పాల్పడ్డారని ఆరోపించారు. బ్లాక్ మార్కెట్ యూరియా దందా వలన యావత్ తెలంగాణ రైతులు దుమ్మెత్తి పోతున్నారన్నారని మండిపడ్డారు. రైతులకు ఇవ్వవలసిన యూరియా నిల్వను ఎవరి ఆదేశాలతో డి ఈ ఎఫ్ ఆడ్ బ్లూ అనే ప్రైవేట్ కంపెనీకి అక్రమంగా విక్రయించారని, ఇప్పటికే ఒక్క లోడ్‌కు 50 బస్తాల చొప్పున దాదాపు 1000 బస్తాలు ప్రైవేట్ సంస్థకు తరలించబడినట్లు ఆయన ఆరోపించారు. ఈ తతంగానికి కారణమైన అసలైన సూత్రధారులను పక్కకు నెట్టి, ఒక అమాయక అటెండర్ పై నేరాన్ని మోపే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. యూరియా సరఫరా తక్షణమే



పునరుద్ధరించాలనీ ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ కొలను సునీత, వెంకటేష్ గౌడ్, కూరెల్ల లింగస్వామి, ఆవుల ఐలయ్య, పొన్నం లక్ష్మయ్య, బొబ్బల శివశంకర్ రెడ్డి, ఆగు అశోక్ తదితరులు ఉన్నారు.

## పాఠశాల అభివృద్ధి పనులు

## త్వరిత గతిన పూర్తి చేయాలి

*పెద్దవూర జూలై 30 ప్రభాత వార్త*



పాఠశాల అభివృద్ధి పనులు త్వరగతిన పూర్తి చేయాలని హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం ప్రాథమిక పాఠశాల పులగూడెం ఈస్ట్ లోని గ్రామస్తుల సూచన మేరకు. గౌరవ హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ పాఠశాలను సందర్శించి. ఉపాధ్యాయులు, టాయిలెట్స్, ప్రహరీ గోడ లేక ఇబ్బంది పడుతున్న సందర్భాన్ని చూసి అమ్మ ఆదర్శ పాఠశాల మరియు ఎస్డిఎఫ్ నిధుల నుంచి, 1,70,000 రూపాయలతో టాయిలెట్స్, ప్రహరీ గోడ నిర్మించాలని కాంట్రాక్టర్ నాగిరెడ్డికి తెలిపారు. .త్వరలో ప్రారంభించి నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి తరి రాము, మాజీ ఎంపీటీసీ జి నారాయణ రెడ్డి , గ్రామస్తులు లింగయ్య, ఈదయ్య, ప్రధానోపాధ్యాయులు కవిత, ఉపాధ్యాయులు రేణుక తదితరులు పాల్గొన్నారు.

## నూతన పోలీస్ స్టేషన్ ను

## పరిశీలించిన సర్కిల్ ఇన్స్పెక్టర్

*నిడమనూరు ప్రభాతవార్త జులై 30*



గతంలో ఉన్న పోలీస్ స్టేషన్ ను శిథిలావస్థకు చేరు కోవడంతో పాత కోర్టు భవనంలోకి ఏర్పాటుచేసిన నూతన పోలీస్ స్టేషన్ ను హాలియా సీఐ దేవి రెడ్డి.సతీష్ రెడ్డి బుధవారం పరిశీలించారు. పోలీస్ స్టేషన్ కు రంగులు, మొక్కలు, కిటికీలు రూములను తగు సూచనలు చేశారు మరో వారం రోజుల్లో నూతన భవనంలోకి పోలీస్ స్టేషన్ మారనున్నట్లు ఆయన తెలిపారు . ఆయన వెంట నిడమనూరు ఎస్సై ఉప్పు సురేష్ ఉన్నారు.

## భవిత కేంద్రమును సందర్శించిన.. తాసిల్దార్

**నిడమనూరు ప్రభాతవార్త జులై 30** నిడమనూరు మండల కేంద్రంలోని భవిత కేంద్రమును తాసిల్దార్ జె. కృష్ణయ్య బుధవారం ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ మధ్యకాలంలో ఆధునీకరణ జరిగిన పనులను పరిశీలించారు. టీచింగ్, లెర్నింగ్ మెటీరియల్ మరియు బోధించే విధానాన్ని పరిశీలించడం జరిగింది. విద్యార్థులను బొమ్మలు చూపించి గుర్తించమని మానసిక దివ్యాంగ విద్యార్థులను ప్రశ్నించారు. పాఠశాల పరిసరాలను గమనించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈయన వెంట మండల విద్యాధికారి లావూరి వెంకన్న, కాంప్లెక్స్ హెచ్ఎం. గౌతమ్, ఐఆర్టీలు జి వెంకటేశ్వర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కేజీబీవీ లో సీఈసీ,ఎం పి హెచ్ డబ్ల్యు

## మొదటి సంవత్సరం స్పాట్ అడ్మిషన్లు

*పెద్దవూర జూలై 30 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని కేజీబీవీ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సీఈసీ ఎం పి హెచ్ డబ్ల్యు నందు స్పాట్ అడ్మిషన్స్ జరుగుచున్నవని కేజీబీవీ ప్రత్యేక అధికారి జ్యోత్స్న బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కావున నేరుగా కేజీబీవీ పెద్దవూర నందు హాజరు కావాలని తెలిపారు

## ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ ప్రతిష్ట కార్యక్రమం

### భక్తి భావంతో పులకించిన గ్రామస్థులు



**నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 30** నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో బుధవారం తెల్లవారుజామున అత్యంత భక్తిశ్రద్ధలతో యంత్రస్థాపన కార్యక్రమం నిర్వహించారు. స్ఫూర్తి కాలేజి దగ్గర గురిజ అశోక్ స్వామి ఆధ్వర్యం లో నిర్మాణం చేసిన శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి ప్రతిష్ఠ కార్యక్రమం లో మూడవ రోజు పూజా కార్యక్రమాలలో భాగంగా బుధవారం గణపతి పూజ,నవగ్రహసర్వతోభద్రమండలి పూజలు, హోమాలు, శతాదిక ప్రతిష్టాచార్యులు సిద్ధాతి బేతో జు సత్యనారాయణ శాస్త్రి, అర్చకులు ఉత్తరపల్లి నరసింహాచార్యులు ,శశిధర్ శర్మ ,మణికంఠ చార్యులు ,శ్రీనివాసా చార్యులు, అర్చక బృందం ఘనంగా నిర్వహించారు.అనంతరం ఎల్లమ్మ దేవి, కాళీమాత దేవి విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు.ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా 30 అడుగుల రాతి ధ్వజస్తంభం ప్రతిష్టించే సమయంలో భక్తులు తన్మయత్వంతో చేసిన ఎల్లమ్మ తల్లి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ప్రతిష్ఠ కార్యక్రమాలు పూర్తయిన తర్వాత రేణుక ఎల్లమ్మజమదగ్ని మునిరాజుల శాంతి కళ్యాణం, అర్చకుల చేతుల మీదుగా అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లోక కళ్యాణార్థం గోవుకు వృషభానికి కళ్యాణం జరిపించారు.ఈ కార్య క్రమం లో గురిజ రామచంద్రులు, గురిజ రాములు, మధు, సైదులు, పసునూరి శ్రీనివాస్, స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## కల్తీ కల్లు తయారు చేసేందుకు వాడే

## క్లోరల్ హైడ్రేడ్ పట్టివేత

*నల్లగొండ ప్రభాతవార్త జూలై 30 :*



కల్తీ కల్లు తయారు చేసేందుకు వాడే క్లోరల్ హైడ్రేడ్ పట్టుకున్నట్లు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ సంతోష్ తెలిపారు. బుధవారం జిల్లా కార్యాలయంలో ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. విశ్వసనీయ సమాచారం మేరకు ఎన్ఫోర్స్మెంట్ టీం నార్కట్పల్లి వద్ద వాహన తనిఖీలు చేయగా ఒక ఆటోలో వెంకన్న అనే వ్యక్తి కల్తీ కల్లు తయారు చేయుటకు వాడే క్లోరల్ హైడ్రేట్ (గుల్లో ఫామ్) 30 కిలోలు, దానిలో కలిపే ముడి పదార్థాలు సుమారుగా 40 కిలోలతో పట్టుకున్నట్లు తెలిపారు. ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసి ఆటోను సీజ్ చేసామని పట్టుబడిన విలువ సుమారు రూ. 3 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. ఈ దాడుల్లో సిఐ రాకేశ్, సిబ్బంది ఆయుబ్, శేఖర్ రెడ్డి, రమేష్, ప్రశాంత్, మనోహర్ పాల్గొన్నారు.

## పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు

## పాల్పడిన వ్యక్తి మృతి

*నల్లగొండ ప్రభాతవార్త జూలై 30 :*



పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించారని ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్న వ్యక్తి మృతి చెందాడు. నల్లగొండ పట్టణం లోని పాత బస్తికి చెందిన రావిళ్ళ నరసింహ (40) జూలై 28వ తేదీన దేవరకొండ రోడ్ లో నల్గొండ వన్ టౌన్ పోలీసులకు మద్యం సేవించి బైక్ నడుపుతూ పట్టుబడ్డాడు. తనపైనే డ్రంకెన్ డ్రైవ్ పరీక్ష నిర్వహిస్తారా అంటూ అదే రోజు రాత్రి సమయంలో బయట ఒంటిపై పెట్రోల్ పోసుకొని స్టేషన్ గేట్ ముందుకు వచ్చి లైటర్ తో నిప్పంటించుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే అప్రమత్తమైన విధుల్లో ఉన్న సిబ్బంది మంటలను ఆర్పి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. నల్గొండ నుంచి హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం అర్ధరాత్రి నరసింహ మృతి చెందారు. ఇప్పటికే పోలీసులు నర్సింహా పై పోలీసు విధులకు ఆటంకం కలిగించారని కేసు నమోదు చేయడంతో పాతబస్తీలో ఎలాంటి అలజడులు ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు నిర్వహించారు. మృతుడు నల్లగొండ బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు రావెళ్ల కాశమ్మ కుమారుడు కావడంతో బిజెపి నాయకులు మృతదేహాన్ని సందర్శించి కాశమను పరామర్శించారు.

## తాటి చెట్టు పై నుండి పడి

## గీత కార్మికుడు మృతి



**రాజాపేట,జులై 30 ప్రభాతవార్త** రాజాపేట మండలం దూది వెంకటాపురం గ్రామానికి చెందిన గీత కార్మికుడు గొడిశెల శ్రీరాములు గౌడ్ (45) తాటి చెట్టు పైనుండి పడి అక్కడికక్కడే మృతి చెందాడు. బుధవారం ఎప్పటిలాగే కల్లు గీసేందుకు చెట్టు ఎక్కిన శ్రీరాములు గౌడ్ ప్రమాదవశాత్తు జారిపడి తీవ్ర గాయాల పాలై ఎక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ఒక కూతురు,కొడుకు ఉన్నారు. భార్య భాగ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు ఎఎస్ఐ మైసయ్య పంచనామా చేయగా ఎస్సై అనిల్ కుమార్ కేసు నమోదు చేసి శవ పోస్టుమార్టం చేసిన అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోలగాని జయరాములు ఈ సందర్భంగా కోరారు. కుటుంబానికి సంతాపం తెలిపారు.

## హక్కుల సాధనకై పోరాటానికి సిద్ధం కావాలి: ఆర్యవైశ్య సంఘం



*కోదాడ, జూలై 30, ప్రభాతవార్త:*
ఆర్యవైశ్యులు తమ హక్కుల సాధనకై పోరాటాలకు సిద్ధం కావాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు పి లుపునిచ్చారు. ఆర్యవైశ్యుల హక్కుల సాధనకై ఆగస్టు 3 న హైదరాబాదులో జరగనున్న వైశ్య రాజకీయ రణభేరిని విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. సామాజిక సేవలో అగ్ర భాగాన ఉండే ఆర్య వైశ్యులు రాజకీయంగా ఎదిగేందుకు ప్రయత్నించాలన్నారు. రాజకీయంగా ఎదిగినప్పుడే సమాజంలో గుర్తింపు పొందడంతో పాటు అన్ని వర్గాల వారికి సేవ చేసే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర జనాభాలో మూడు శాతంగా ఉన్న ఆర్యవైశ్యులకు ఎన్నికలలో సీట్లను కేటాయించేందుకు ఏ రాజకీయ పార్టీ కూడా అంతగా ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మన ఆర్యవైశ్య జనాభా దామాషాలో అన్ని రాజకీయ పార్టీలు సీట్లను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయ పక్షాలు స్థానాలను కేటాయించనప్పటికీ ఆర్య వైశ్యులు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేయాలని సూచించారు. దాంతో ఆర్యవైశ్యుల సత్తా ఏమిటనేది రాజకీయ పార్టీలకు తెలుస్తుందన్నారు. అన్ని రాజకీయ పక్షాలు స్థానాల కేటాయింపులో ఆర్యవైశ్యులకు ప్రాధాన్యత కల్పించేంతవరకు ఐక్యంగా పోరాటాలు చేయాలన్నారు. మేమెంతో మాకంత అనే నినాదంతో ఆగస్టు 3 న వైశ్య వికాస వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు కాచం సత్యనారాయణ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహించనున్న వైశ్య రాజకీయ రణభేరికి కోదాడ పట్టణము, మండలము నుండి అత్యధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో వైశ్య సంఘం నాయకులు గరిన శ్రీధర్, పైడిమర్రి వెంకట్ నారాయణ ,వంగవీటి రామారావు, పైడిమర్రి నారాయణరావు, వెంపటి మధు, ఓరుగంటి ప్రభాకర్ ,నూనె నాగన్న, పురుషోత్తం ,జనార్ధన్, బండారు శ్రీనివాసరావు, ఇమ్మడి అనంత చక్రవర్తి ,వంగవీటి భరత్ చంద్ర, యాదా కిరణ్ కుమార్, కొండే రవికుమార్, ఇరుకుల చెన్నకేశవరావు,గుండా ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

*మునగాల జూలై 30 ప్రభాతవార్త*



అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరపమ్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు పేర్కొన్నారు. బుధవారం మునగాల రైతు వేదిక లో నిర్వహించిన మండల వ్యాప్తంగా అర్హులకు నూతనంగా మంజూరైన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన నిరుపేదలందరికీ నూతన రేషన్ కార్డులు మంజూరు చేసి పంపిణీ చేస్తుందని అన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ తో ప్రతి కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ చేస్తూ పేదల కడుపు నింపే కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ, ఎండిఓ రమేష్ దీన్ దయాల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లపాటి .శ్రీనివాస్, ఉప్పల. జానకి రెడ్డి, కాసర్ల శ్రీను, చింతకాయల నాగరాజు, కాసర్ల వెంకట్, వనస శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి. జూలై 30 ప్రభాతవార్త:*
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభాచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ నరసింహమూర్తి, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాయితీపై పరికరాలు

*నడిగూడెం, జూలై 30, ప్రభాతవార్త:*
రైతులకు రాయితీపై వ్యవసాయ పరికరాలు అందించేందుకు ప్రభుత్వము నిర్ణయించింది. జాతీయ యాంత్రికరణ పథకంలో భాగంగా జిల్లాకు 125 యూనిట్లు మంజూరు చేశారు. ఈ మేరకు ప్రభుత్వ ము నిధులు మంజూరు చేస్తూ జీవో జారీ చేసింది. సబ్ మిషన్ అగ్రికల్చర్ మేకనైజేషన్ పథకం కింద రాయితీపై తంత్ర పరికరాలు అందించేందుకు గాను 1.84 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40!! భరిస్తూ పథకాన్ని అమలు చేస్తుంది. ఆగస్టులో దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించి సెప్టెంబర్ 17 వరకు యంత్ర పరికరాలను పంపిణీ చేయనున్నారు. మహిళలకు, ఎస్సీ ఎస్టీ రైతులకు 50 శాతం రాయితీ ఇస్తారు. మిగిలిన వారికి 40 శాతం రాయితీ ఇస్తారు. ఎంపిక చేసిన రైతుల నుండి సబ్సిడీ పోను పెట్టుబడి వాటాను డిడి ల రూపంలో తీసుకుంటారు. సబ్సిడీపై మాన్యువల్ స్ప్రేయర్లు, పవర్ ఆపరేటర్ స్ప్రేయర్లు, ట్రాక్టర్ తో నడిచే వ్యవసాయ పరికరాలు, రోటోవేటర్లు, నాగళ్ళు, గొర్రులు, కలుపు తీసే యంత్రాలు, కేజీ వీల్స్ తదితర పరికరాలను అందజేయనున్నారు. రైతు సబ్సిడీపై పరికరాలను పొందేందుకు కనీసం ఎకరం భూమి ఉండాలి. జిల్లాకు కేటాయించిన యూనిట్లను మండలాల వారీగా కేటాయించి అందజేస్తారు. రాయితీపై పరికరాలు అందించేందుకు జిల్లా, మండల స్థాయి కమిటీల ద్వారా ఎంపిక చేయనున్నారు. జిల్లా కమిటీలో కలెక్టర్ చైర్మన్ గా, మరి కొంతమంది సభ్యులు ఉంటారు. మండల స్థాయిలో మండల వ్యవసాయ శాఖ అధికారి, తాసిల్దార్, ఎంపీడీవోలు ఉంటారు. త్వరలో దరఖాస్తులను స్వీకరించి పరికరాల పంపిణీకి కార్యాచరణ రూపొందిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## ఇచ్చిన హామీలను అమలు చేయాలి



*నడిగూడెం, జూలై 30, ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఎం.ఎస్.పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, విహెచ్పిఎస్ జాతీయ నాయకులు కర్ల విజయరావు లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నడిగూడెం మండలంలోని వల్లాపురం, సిరిపురం గ్రామాలలో వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి, ఇచ్చిన హామీ ప్రకారం వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు 4000రూ వికలాంగులకు 6000 రూ పూర్తిగా అంగవైకల్యం కలిగిన వారికి 15000 రూ పెన్షన్ పెంచాలని అన్నారు. ఆగస్టు 13 న హైదరాబాదులో జరిగే వికలాంగుల ఆసరా పింఛన్ల మహా గర్జన సభను జయప్రదం చేసేందుకు గాను ఆగస్టు 1 న హుజూర్ నగర్ లో లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ లో వికలాంగుల చేయూత ఆసరా పెన్షన్ల జిల్లా మహాసభను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు ఆసరా పెన్షన్ దారులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోవీహెచ్పీఎస్ నడిగూడెం మండల అధ్యక్షులు నూకపంగు గురవయ్య,నాయకులు కొత్తపెల్లి శ్రీను, ఒంటరి మహిళ కమిటీ అధ్యక్షులు రమాదేవి, ఉపాధ్యక్షులు, మొక్క మంగమ్మ , ప్రధాన కార్యదర్శి సురగాని యల్లమ్మ, కార్యదర్శి, కొమ్ము యల్లమ్మ , ప్రచార కార్యదర్శి, షేక్ జాన్ బి, వితంతువుల, వృద్ధుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పద్మ మృతికి సి.ఎం సంతాపం

*చిలుకూరు జూలై 30 ప్రభాతవార్త*



చిలుకూరు మండల కేంద్రానికి చెందిన నిజాం వ్యతిరేక తెలంగాణ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన దొడ్డ పద్మ(99) మృతి పట్ల సీఎం రేవంత్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు హుజూర్నగర్ మాజీ శాసనసభ్యులు దొడ్డ నరసయ్య సతీమణి పద్మావతి తీవ్ర ఆవేదనకు గురిచేసిందని వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తెలియజేసిన వారిలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు. అల్లా వెంకటరెడ్డి. సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు




## మొక్కల పెంపకాన్ని ఉద్యమంలా చేపట్టాలి




*నడిగూడెం, జూలై 30, ప్రభాతవార్త:*
విద్యార్థులు మొక్కల పెంపకాన్ని ఉద్యమంలా చేపట్టాలని పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదపడతాయని ఎంపీడీవో మల్సూర్ నాయక్ అన్నారు. బుధవారం నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. వృక్షో రక్షతి రక్షితః వృక్షాలను మనం కాపాడితే అవి మన ను రక్షి స్తాయన్నారు. ప్రతి విద్యార్థి ఒక మొక్కను దత్తత తీసుకొని సంరక్షి ంచాలన్నారు. ప్రిన్సిపాల్ డి విజయ నాయక్ మాట్లాడుతూ రోజు కళాశాలకు వచ్చిన విద్యార్థి ఒక మొక్కకు నీరు పోసి కాపాడాలన్నారు. స్థానిక ఎస్సై బి అజయ్ కుమార్ ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారులు డాక్టర్ జాన్ పాషా కే శ్రీధర్ అధ్యాపకులు మహేష్ కృష్ణ శ్రీనివాస్ వీరన్న మాధార్ రజిత తేజశ్రీ వెంకటేశ్వరరావు నాగరాజు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. కళాశాల ఆవరణ లో మొక్కలు నాటారు.

## కళ్యాణ మండప నిర్మాణానికి విరాళం



*నడిగూడెం, జూలై 30, ప్రభాతవార్త:*
స్థానిక శ్రీ కోదండరామస్వామి దేవస్థానానికి అనుసంధానంగా నిర్మిస్తున్న కళ్యాణ మండప నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి విరాళం ప్రకటించారు. నడిగూడెంకు చెందిన రేపాల పురుషోత్తం, ఉషారాణి దంపతులు రూ.30,116 లు బుధవారం విరాళంగా అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు దాతలను ఈ సందర్భంగా అభినందించారు. కళ్యాణ మండప నిర్మాణానికి విరాళాలు అందజేసి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకటరత్నం, కొండ వెంకటేశ్వర్లు, చెన్నూరి వెంకటేశ్వర్లు, సూర్యప్రకాశరావు, మహేష్, దివ్వెల శ్రీనివాసరావు, గజ్జి అప్పారావు, వందనపు మోహన్ రావు, దయాకర్, భువనగిరి ఉపేందర్, వందనపు చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సభ విజయవంతానికై ప్రచారం



*నడిగూడెం, జూలై 30, ప్రభాతవార్త:*
హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఆగస్టు ఒకటిన జరిగే వికలాంగుల ఆసరా పెన్షన్ల జిల్లా సన్నాహక సభ విజయవంతం చేయాలని మండలంలోని చాకిరాల గ్రామంలో బుధవారము ఎమ్మార్పీఎస్ , ఎమ్మెస్ పి ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. మండల అధ్యక్షుడు మిట్ట గనుపుల మోషే మాదిగ మాట్లాడుతూ పెద్ద ఎత్తున దివ్యాంగులు సభకు హాజరై విజయవంతం చేయాలన్నారు. పలువురు రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరవుతున్నందున పెద్ద సంఖ్యలో తరలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు పాల్గొన్నారు.

# సామాజిక భద్రతా పథకాల్లో ప్రజలు భాగస్వామ్యులు కావాలి

**రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ డైరెక్టర్ చిన్మయ్ కుమార్**



బొమ్మలరామారం జూలై 30 (ప్రభాతవార్త) : ప్రజా సంక్షేమాన్ని ఉద్దేశించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సామాజిక భద్రతా పథకాలను ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ బ్యాంకుల ఖాతా ఉండడం ద్వారా సామాజిక పథకాలు పొందగలుగుతారని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ డైరెక్టర్ చిన్మయ్ కుమార్ అన్నారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో కెనరా బ్యాంకు వారి సౌజన్యంతో జిల్లా లీడ్ బ్యాంక్, సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత జన సురక్ష ఇన్సూరెన్స్ పథకాల పై అవగాహన కార్యక్రమంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జీఎం ఎం. సుప్రభాత్ , ఏజీఎం లక్ష్మీ శ్రావ్య లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్యాంకుల ద్వారా అందించే సామాజిక భద్రతా పథకాలు ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ బ్యాంకుల ద్వారా చిన్న మొత్తాలను పొదుపు చేయడం అలవాటు చేసుకుంటే భవిష్యత్ అవసరాలు తీర్చడానికి ఉపయోగపడతాయని అన్నారు. కుటుంబానికి సంబంధించిన ఆర్థిక ప్రణాళిక తయారు చేసుకోవడం, పొదుపు లను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గుర్తింపు పొందిన బ్యాంకు ల్లోనే దాచుకోవాలని, ఆర్థిక క్రమశిక్షణతో క్రెడిట్ స్కోర్ పెంచుకోవాలని, రుణాలను బ్యాంకుల్లోనే తక్కువ వడ్డీకే పొందే అవకాశాలు ఉన్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే సామాజిక భద్రతా పథకాలైన ప్రధానమంత్రి సురక్ష బీమా, జీవన్ జ్యోతి, సుకన్య సమృద్ధి యోజన పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సైబర్ మోసాల ద్వారా ఖాతాదారులు ఎక్కువగా నష్టపోతున్నారని ,సైబర్ మోసాలపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం జన సురక్ష భద్రత ఇన్సూరెన్స్ పథకాల కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం జన సురక్ష పథకాలను నమోదు కార్యక్రమాన్ని పరిశీలించి ప్రజలతో పథకాలపై అవగాహన అంశాలను చర్చించారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ జీఎం కె. కృష్ణ శర్మ, ఎస్బిఐ ఏజీఎం సతీష్, టీజీబి ఆర్ ఎం ఆశలత, ఎల్ డి ఎం శివరామకృష్ణ, ఎస్ఎస్టి సిఎఫ్ఎల్ పిడి వి. ఆంజనేయులు, అడిషనల్ డి ఆర్ డి ఓ జంగారెడ్డి, డిపిఎం ప్రభాకర్, పిఎసిఎస్ చైర్మన్ గూదే బాల నర్సయ్య, ఎంపీడీవో రాజా త్రివిక్రమ, ఏపిఎం రమణ, ఎస్ ఎస్ టి సి ఎఫ్ ఎఫ్ ఎల్ స్టేట్ కోఆర్డినేటర్ అశోక్, డిస్ట్రిక్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, మండల మహిళా సమాఖ్య స్వప్న, మండల సిబిఐ,టిజిబి బ్యాంకు మేనేజర్లు అంజన్ కుమార్, పి.శిల్ప, కీసర ఆర్థిక అక్షరాస్యత కేంద్రం మండల కోఆర్డినేటర్ ఎల్లబోయిన విశ్వనాథ్, నాగరాజ్, కౌన్సిలర్లు ఉమ,భాను, నవీన్, బ్యాంక్ సిబ్బంది శ్రీధర్, నరేష్, బ్యాంక్ కరస్పాండెంట్లు,మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

## జిల్లా స్థాయి జూడో పోటీలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి

బీబీనగర్, జూలై 30 (ప్రభాతవార్త): యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి అండర్ 14, అండర్ 17 జూడో పోటీలు ఆగస్టు 01 మండల కేంద్రంలోని మాంటిస్సోరి పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్నట్లు జిల్లా జూడో అసోసియేషన్ అధ్యక్షుడు దేవులపల్లి బ్రహ్మం తెలిపారు. బుధవారం భువనగిరి ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమం లో భాగంగా ఆయన మాట్లాడుతూ బీబీనగర్ లో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి జూడో పోటీలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పోటీలు జిల్లా డివైఎస్ఓ. ధనంజనేయులు పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు తమ వయసు ధ్రువీకరణ పత్రాలతో ఆగస్టు 01 న ఉదయం 10 గంటలలోపు హాజరు కానున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జూడో ఎగ్జిక్యూటివ్ మెంబర్ షేక్ పర్వేజ్, జిల్లా అసోసియేషన్ సభ్యులు రితిక్ సాగర్, ఆకుల సాయి, మంచాల రాకేష్, షేక్ సోహెల్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ కు స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పండి

మోత్కూర్ జూలై 30 (ప్రభాతవార్త) ప్రజలకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి రాబోయే స్థానిక ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు, బుధవారం మోత్కూర్ మండలం పాటిమట్ల క్రాస్ రోడ్ లక్ష్మీ నరసింహ గార్డెన్ లో జరిగిన మోత్కూర్ అడ్డగూడూరు మండలాల బి ఆర్ఎస్ ముఖ్య కార్యకర్త సమావేశంలో గుంతకండ్ల జగదీశ్వర్రెడ్డి మాట్లాడుతూ జిల్లా మంత్రిఉత్తంకుమార్ కు దమ్ముంటే కన్నెపల్లి పంప్ హౌస్ ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ అన్ని రోత మాటలు మాట్లాడుతున్నాడని జిల్లాలో ఉన్న 12 మంది ఎమ్మెల్యేలను రాజనామా చేసి ఎన్నికల పోదామా దమ్ముందా అని సవాల్ విసిరారు. గత శాసనసభ ఎన్నికల్లో ప్రజలకు సాధ్యం కాని అహామీలిచి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నేటి వరకు సంపూర్ణంగా ఏ హామీలు అమలు చేయలేదని ఆయన ఎద్దేవ చేశారు.. మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ మాట్లాడుతూ ప్రజాపాలన అందించడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని అబద్ధాల హామీలతో తప్పుడు ప్రచారంతో గెలిచిన కాంగ్రెస్



పార్టీకి రాబోయే స్థానిక ఎన్నికల్లో తన గుణపాఠం చెప్తారని ఆయన అన్నారు. . ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ మాజీ రాజ్యసభ సభ్యులు బడుగు లింగయ్య యాదవ్, జిల్లా పార్టీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నరసింహారెడ్డి, నే ఊరి ధర్మేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్ మాజీ జెడ్పిటిసిలు జ్యోతి రాములు మోత్కూర్ అడ్డగూడూరు మండల పార్టీ అధ్యక్షులు పుణ్యబోయిన రమేష్ కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు మాజీ జెడ్పీటీసీలు మాజీ సర్పంచులు మోత్కూర్ అడ్డగూడూర్ మండలాల గ్రామ శాఖ అధ్యక్షులు టిఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గీతా కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్లు పంపిణీ

తిరుమలగిరి జూలై 30 (ప్రభాతవార్త). తిరుమలగిరి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం నాడు తుంగతుర్తి నియోజకవర్గం లోని గౌడ గీతా కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్లను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు పంపిణీ చేశారు. తుంగతుర్తి నియోజకవర్గంలోని 9 మండలాల గీతా కార్మికులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు వారికి ఒక్కొక్కరికి 15వేల విలువచేసే రక్షణ కిట్లను ఎమ్మెల్యే అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ కళ్ళ గీత కార్మికులకు ఏ సమస్య వచ్చినా తన వద్దకు వచ్చి నేరుగా చెప్పుకోవచ్చని ఆయన అన్నారు గీత కార్మికులు చెట్టుపై నుండి పడి వారికి లబ్ధి పొందకపోతే నేను ముఖ్యమంత్రితో మాట్లాడి సంబంధిత మంత్రితో మాట్లాడి వెంటనే వారికి పరిహారయం అందే విధంగా చూస్తానన్నారు ఎవరికైనా పెండింగ్ ఉంటే వెంటనే నాకు తెలియజేయాలని ఆయన సూచించారు తుంగతుర్తి నియోజకవర్గంలో 474 మంది గీత కార్మికులకు కాతమయ్య రక్షణ కిట్లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ అండ్ శ్రీనివాస్ నాయక్ ఎం సైదులు ఎక్సైజ్ సీఐ ఏ రజిత మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నిమ్మలగుటి జోజి పై నరేష్ కాంగ్రెస్ నాయకులు జమ్మిలాల్ టౌన్ ప్రెసిడెంట్ పేరాల వీరేష్ నాయకులు చాగంటి రాములు ప్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు లక్ష్మయ్య కటమే కిట్టు లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి




## బీబీనగర్ ఎయిమ్స్ వద్ద అన్ని రకాల బస్సులు ఆపాలి



బీబీనగర్, జూలై 30 (ప్రభాతవార్త): మండల కేంద్రంలోని ఎయిమ్స్ వద్ద అన్ని రకాల బస్సులను ఆపాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పంగ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారి పక్కనే పేరుకే జాతీయ స్థాయి పెద్ద ఆసుపత్రి తప్ప, రోగులు ప్రయాణం చేయడానికి ఏమాత్రం సౌకర్యాలు లేవని అన్నారు. హైదరాబాద్ నుండి వచ్చే ప్రయాణికులు ఉప్పల్, ఘట్కేసర్ వరకు బస్సుల్లో వచ్చి, అక్కడి నుండి ప్రైవేట్ వాహనాలకు రావాల్సి వస్తుంది. . ఇంత మంది రోగులతో వచ్చే బంధువులు, పరామర్శకులు వేలాదిమంది ఆసుపత్రికి రావడం జరుగుతుంది. ఇంత మందికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాల్సిన పాలకులు నిరక్ష్యంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ నిరక్ష్యం వల్ల ఆసుపత్రికి వచ్చే ప్రయాణికులకు అసౌకర్యమే కాక, వేలాదిమంది ప్రయాణికుల ద్వారా వచ్చే ఆర్టీసీ ఆదాయాన్ని కూడా నష్టపోవడం జరుగుతుంది. ఉప్పల్, భువనగిరి, ఆలేరు, జనగామ, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యేలు చొరవ చూపి బీబీనగర్ ఎయిమ్స్ వద్ద అన్ని రకాల బస్సులను ఆపి, ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కారమేకమ్యూనిస్టుల లక్ష్యం

భువనగిరి రూరల్ జూలై 30 (ప్రభాతవార్త):




ప్రజా సమస్యలు పరిష్కరించడమే కమ్యూనిస్టుల లక్ష్యం అని, రానున్న రోజుల్లో సిపిఐ పార్టీని బలోపేతం చేసి, మహాసభలో చేసిన 15 తీర్మానాలపై ప్రతి కార్యకర్త పనిచేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం భువనగిరి పట్టణంలోని రాఘవేంద్ర బ్యాంకెట్ హాల్లో నూతన కార్యవర్గం నిర్వహించిన వేలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో జూలై 29న నిర్వహించిన 4వ మహాసభకు ముఖ్యఅతిధులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివ రావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోద శ్రీరాములు హాజరై రాష్ట్ర నాయకత్వం సమీక్షలో 17 మంది కార్యవర్గ సభ్యులుగా, 45 మంది కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అందులో సిపిఐ జిల్లా కార్యదర్శిగా యానాల దామోదర్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శులుగా బోలగాని సత్యనారాయణ, చేడే చంద్రయ్య, కార్యవర్గ సభ్యులుగా బండి జంగమ్మ, కళ్లెం కృష్ణ, కొల్లూరి రాజయ్య, ఎండి ఇమ్రాన్, బోడ సుదర్శన్, ఉప్పల ముత్యాలు, చెక్క వెంకటేష్, బచ్చనగోని గాలయ్య, కుసుమని హరిచంద్ర, ఏశాల అశోక్, పల్లె శేఖర్ రెడ్డి, పెరబోయిన మహేందర్, చిగుర్ల లింగం, కురిమిద్ద శ్రీనివాస్ లను ఎన్నుకోవడం జరిగిందని ఈ మహాసభల్లో జిల్లాలోని ప్రధాన సమస్యలపై చర్చించి 15 తీర్మానాలు చేశామని, తీర్మానాలకు మహాసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులతో పాటు జిల్లా సమితి సభ్యులు ఎలగందుల అంజయ్య, మూల పోచయ్య, వడ్లకొండ భారతమ్మ, మండల కార్యదర్శి దాసరి లక్ష్మయ్య, పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, నాయకులు గనబోయిన వెంకటేష్, పులిపలుపుల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# మర్రిగూడ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ శరత్‌చంద్ర

### బాధితులకు న్యాయం చేయాలి..
### శాంతి భద్రతల పరిరక్షణకు
### ప్రజలకు అందుబాటులో ఉండాలి

*మర్రిగూడ,30జూలై,ప్రభాతవార్త:*

దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలో మర్రిగూడ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేసి,సిబ్బంది పని తీరు,స్టేషన్ పరిధిలో పరిసరాలు, స్థితిగతుల గురించి ఎస్ఐను అడిగి తెలుసుకున్నారు.రిసెప్షన్ మేనేజ్‌మెంట్,ఉమెన్ హెల్ప్ డెస్క్,స్టేషన్ రైటర్,లాకప్,ఎస్‌హెచ్‌ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించారు.స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న,నమోదైన కేసుల వివరాలు,స్టేషన్ రికార్డులు తనిఖీచేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని అన్నారు.దర్యాప్తులో ఉన్న కేసులను సమగ్ర విచారణ చేపట్టి చట్టప్రకారం శిక్ష పడే విదంగా కృషి చేయాలని అఆన్నారు.ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితులపట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ,వారి





సమస్యలను తీర్చాలని ఎస్పీ సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు,నేర నియంత్రణకు కృషి చేయాలని అన్నారు.బ్లూకోల్ట్ ,పెట్రో కార్ డ్యూటీలో ఉన్నప్పుడు 100డయల్ కాల్స్ కు తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అన్నారు.పెట్రోలింగ్ సమయంలో పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్లను ప్రతిరోజూ తనిఖీ చేయాలని,స్టేషన్ పరిధిలో సీసీ టివిల ఏర్పాటుపై దృష్టి సారించి సిసి కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు.సైబర్ క్రైమ్,డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు,ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సిబ్బంది పని చేయాలని అన్నారు.అసాంఘిక కార్యకలాపాలైన గంజాయి,అక్రమ ఇసుక రవాణా,పిడిఎస్ రైస్ అక్రమ రవాణా,జూదంలాంటివాటిపై ఉక్కుపాదం మోపాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో గంజాయి కేసులలో నిందితులుగా ఉన్నవారిపై నిఘా ఉంచి,గంజాయి తాగేవారిని,వారికి సరఫరా చేసేవారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మాట్లాడి,వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఐని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పి మౌనిక,ఎస్ఐ కృష్ణారెడ్డి,,స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## మునుగోడు వార్త

## నూతన ఎస్ఐ ఎం సంజీవరెడ్డికి సన్మానం

*గట్టుప్పల్, జూలై ప్రభాతవార్త*



30: గట్టుప్పల్ మండల కేంద్రంలో లీలిశిలీ ఆధ్వర్యంలో మండలానికి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై ఎం సంజీవరెడ్డికి మర్యాదపూం ర్వకంగా సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి గట్టుప్పల్ మండల కన్వీనర్ తలారి సాయిలు నేతృత్వం వహించగా, లీలిశిలీ జిల్లా నాయకుడు బరిగేల లింగయ్య , మండల గౌరవ అధ్యక్షులు బరిగేల లక్ష్మయ్య గారు, గ్రామ శాఖల నుంచి ఖమ్మం శ్రీనివాస్ (గట్టుప్పల్), బీమనపల్లి శంకర్ (వెలమకన్నె), మాతంగి నరేందర్ (అంతంపేట) తదితరులు పాల్గొన్నారు. అలాగే లీలిశిలీ మండల నాయకులు బరిగేల కృష్ణయ్య , జుబీశిలీ మండల నాయకులు సురిగి రాములు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## రైతుల సంక్షేమం కోసం బాధ్యతగా పని చేస్తాం..

*చండూరు,30జూలై,ప్రభాతవార్త:*



రైతుల సంక్షేమంకోసం బాధ్యతగా పని చేస్తామని చండూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోటి నారాయణ అన్నారు. బుధవారం స్థానిక వ్యవసాయ మార్కెట్‌యార్డులో జరిగిన మార్కెట్‌కమిటి సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు.రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్‌ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.వచ్చే సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు.అనంతరం జరిగిన సమావేశంలో మార్కెట్ అభివృద్ధికోసం డైరెక్టర్‌లతో పలు అంశాలను చర్చించి తీర్మానం చేశారు.ఈ సమావేశంలో మార్కెట్ కార్యదర్శి కత్తుల రవి,వైస్ చైర్మన్ పోలు వెంకట్‌రెడ్డి,మార్కెట్‌కమిటీ డైరెక్టర్లు భూతరాజు ఆంజనేయులు,తలారి నరసింహ,నలపరాజు రామలింగయ్య,మోదుగు బాల్‌రెడ్డి,బిచ్చా నాయక్,నరసింహ,మార్కెట్ యార్డు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## సుశీలమ్మ ప్రథమ వర్ధంతి



*చింతపల్లి,30జూలై,ప్రభాతవార్త:*

చింతపల్లి మండలం తీదేడు గ్రామానికి చెందిన జూలూరి శ్రీధర్ మాతృమూర్తి సుశీలమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి పాల్గొని ఆమె చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయనవెంట తీదేడు బిఆర్ఎస్‌పార్టీఅధ్యక్షుడు సోనగంటి గోవర్ధనా చారి,పార్టీ నాయకులు ఉలుపాల శేఖర్‌రెడ్డి,ఉలుపాల పురుషోత్తంరెడ్డి,సిమర్ల శ్రీను యాదవ్,మర్రు శ్రీనివాసరావు, జెల్లా వెంకటేశ్వర్లు,వీరమల్ల జగదీష్, ఉడుత శంకరయ్య,వలమోని వెంకటయ్య,సందె దేవయ్య,గ్రామ పెద్దలు మోర కిరణ్,దాసరి మల్లయ్యనేలపట్ల అంజయ్య,తదితరులు ఉన్నారు.

## భూమి సమస్యపై ఆర్డీవోకు వినతి



*గట్టుప్పల్,30జూలై,ప్రభాతవార్త:*

గట్టుప్పల్ మండలంలోని వెల్మకన్నె గ్రామానికి చెందిన భీమనపల్లి యాదయ్య భూమి సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఆర్డీవో శ్రీదేవికి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్‌ఎస్టీ డిపార్ట్‌మెంటత్ జిల్లా ఉపాధ్యక్షులు కురుపాటి గణేష్ ప్రధాన ప్రతినిధిగా హాజరై భూమికి సంబందించి ఎదురవుతున్న సమస్యలగురించి ఆర్డీవోకు వివరించారు.భూమిని పున:సర్వే చేయించి యాదయ్యకు హక్కును కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ డిపార్ట్‌మెంట్ గట్టుప్పల్ మండల అధ్యక్షుడు భీమనపల్లి లింగస్వామి, బాధితుడు భీమనపల్లి యాదయ్య,తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*కొండమల్లేపల్లి,30జూలై,ప్రభాతవార్త:*



మండలపరిధిలోని బాపూజినగర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్రవాహనదారుడు మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది.వివరాల ప్రకారం ...దేవరకొండ మండలం తాటికలు గ్రామానికి చెందిన దమ్మోజు ఆంజనేయచారి(37)కొండమల్లేపల్లి పట్టణంలోని తమ బంధువులఇంటికి ద్విచక్రవాహనంపై పని నిమిత్తంవచ్చి,తిరిగివెళ్లే క్రమంలో కొలుముంతల్ పహాడ్ గ్రామపంచాయతీలోని బాపూజి నగర్‌వద్ద 167 జాతీయ రహదారిపై యూటర్న్‌వద్ద ట్రాక్టర్ అకస్మాత్తుగా ద్విచక్రవాహనాన్ని ఢీకొవనడంతో ఆంజనేయచారి అక్కడికక్కడే మృతి చెందాడు.పోస్టుమార్టం నిమిత్తం108 వాహనంలో దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు,మృతుడి అక్క ఈశ్వరమ్మ ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకుని దర్మాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అజ్మీర రమేష్ తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

*మునుగోడు జూలై 30 ప్రభాత వార్త*

మండలంలోని ఊకోండి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు మేడి నవీన్ వివాహ వేడుకకు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మందుల సత్యం, మదనబోయిన పరమేష్, పోలగోని సైదులు, గజ్జల బాలరాజు, మేడి చంద్ర స్వామి, ఒరుగంటి శంకర్, దోటి కర్ణాకర్, పగిల్ల రాము, నరసింహ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నవదంపతులకు శుభాకాంక్షలు తెలిపారు..

## ద్విచక్రవాహన డిక్కినుంచి నగదు చోరీ..

*కొండమల్లేపల్లి,30జూలై,ప్రభాతవార్త:*

పట్టణ కేంద్రంలోని స్థానిక సాగర్‌రోడ్డులో గల జెబీ కాలనీలోని నాగార్జున గ్రామర్ హైస్కూల్‌లో ఓ వ్యక్తి ద్విచక్రవాహనం డిక్కీనుంచి నగదు చోరీ చేసిన ఘటన చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దేవరకొండకు చెందిన ముదిగొండ రాము తన ద్విచక్రవాహనంపై నాగార్జున గ్రామర్ హైస్కూల్‌లో ఉన్న తన మిత్రుడిని కలవడంకోసం పాఠశాల లోపలికివెళ్లి తన ద్విచక్రవాహనాన్ని పార్కింగ్ చేసి మిత్రుడితో మాట్లాడి రావడానికి వెళ్లగా,ఈ సమయంలో గుర్తు తెలియని వ్యక్తి ఆ ద్విచక్రవాహనంలో ఉన్న 1.93 వేల రూపాయలను దొంగిలించడం జరిగిందని,ఈ విషయంపై బాధితుడు ముదిగొండ రాము స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ అజ్మీర రమేష్ కేసు నమోదు చేసుకుని దర్మాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గట్టుప్పల్ ఎస్సైకి మర్యాదపూర్వక సన్మానం

*గట్టుప్పల్ ప్రభాతవార్త30*



గట్టుప్పల్ మండలం1970 నుండి 1981వరకు బాధ్యతలు నిర్వర్తించిన మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పోరెడ్డి ముత్యా రెడ్డి ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎస్సై ఎం. సంజీవరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ముత్యా రెడ్డి మాట్లాడుతూ,"మండలంలోని శాంతి భద్రతలను కాపాడుతూ, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసే విధంగా నూతన ఎస్సై పని చేయాలని ఆకాంక్షిస్తున్నాను," అని పేర్కొన్నారు.ఇకపై ప్రజలతో కలిసి పనిచేసే దిశగా ఎస్సై సంజీవరెడ్డి పట్ల సమర్థనగా ఉండాలని, పోలీస్ శాఖ మరియు ప్రజల మధ్య మద్దతుతో కూడిన సంబంధాలు కొనసాగాలని పిలుపు నిచ్చారు.

## ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

*చింతపల్లి,30జూలై,ప్రభాతవార్త:*

ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు.బుధవారం చింతపల్లి లోని ఆహార భద్రత కార్డులను కలెక్టర్ ఇలా త్రిపాఠి,ఆర్డీవో రమణారెడ్డి, ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ప్రజల అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వమే మీ దగ్గరకు వచ్చి తీర్చుతుందని అన్నారు.ప్రజా పాలనద్వారా ప్రతి ఒక్కరికీ సంక్షేమపథకాలు అందజేయడమే ముఖ్య ఉద్దేశమన్నారు.ఎన్నికలముందు ప్రజలకు ఇచ్చిన హామీలను 18 నెలలోనే అమలు చేస్తున్నామని,మిగతా పథకాలనుకూడా అమలు చేస్తామని అన్నారు. .ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ,అభివృద్ధి పేరుతో పేదలకు పథకాలు అందజేస్తున్నామని అన్నారు. చింతపల్లి మండలానికి 1666 నూతన రేషన్‌కార్డులు మంజూరు అయినట్లు తెలిపారు.ప్రజా ప్రభుత్వం పేదలకోసం రేషన్‌కార్డుల పంపిణీతోపాటు,సన్నబియ్యం ఇచ్చే కార్యక్రమం చేపడుతుందని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 9 రోజులలోనే 9వేల కోట్ల రూపాయలను రైతు భరోసా నిధులు రైతుఖాతాలో జమ చేసిందన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో 2లక్షల రూపాయలవరకు రైతు రుణమాఫీద్వారా రైతులఖాతాల్లో జమ చేసినది రేవంత్‌రెడ్డి ప్రభుత్వమన్నారు ఆరోగ్యశ్రీ పథకాన్ని 5 లక్షల రూపాయలనుండి10లక్షలు ప్రభుత్వం పెంచిందన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్‌వో వెంకటేశ్వర్లు,డియం సతీష్,ఎమ్మార్వో రమాకాంత్‌శర్మ,ఎంపిడివో సుజాత,ఏవో శ్రావణకుమారి, డిటి అర్షద్,మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం,డిసిసిఅధ్యక్షులు ఎరుకల వెంకటయ్యగౌడ్,మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, లింగంపల్లి వెంకటయ్య, భవాని పవన్‌కుమార్, ముచ్చర్ల యాదగిరి, హరినాయక్,జంగిటి నర్సింహరెడ్డి, యాదిగౌడ్,మాస భాస్కర్,నర్సి రెడ్డి,ఆర్ఐ సుజాత,రామారావు,పాల్గొన్నారు.

# ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు

దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

**డిండి, జూలై 30, ప్రభాతవార్త** దేవరకొండ నియోజకవర్గంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించే బాధ్యత తనదేనని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ పేర్కొన్నారు. డిండి మండల కేంద్రంలోని వంగాల అనసూయమ్మ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన రేషన్ కార్డులను అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే బాలునాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిండి రిజర్వాయర్ నుండి ఆయకట్టుకు సాగునీరు రైతులతో కలిసి విడుదల చేశారు. అదేవిధంగా డిండి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్, మోడల్ స్కూల్, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ 93 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు పంపిణీ చేసి, కుటుంబంలోని ఒక్కో వ్యక్తికి నెలకు ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం భారతదేశ చరిత్రలోనే ఒక రికార్డు అని పేర్కొన్నారు. ఒక దేవరకొండ నియోజకవర్గంలోనే కొత్తగా 11736 మంది లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం సంతోషించదగిన విషయమన్నారు. ప్రతి సెంటు గుంటకు సాగునీరు అందిస్తామని, చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది డిండి రిజర్వాయర్ నుంచి ఆయకట్టుకు సకాలంలో సాగు నీటిని అందిస్తున్నా






మన్నారు. రైతులు సమన్వయంతో వ్యవహరిస్తూ సాగు నీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు, వ్యవసాయానికి అన్ని విధాలుగా అండగా ఉంటోందన్నారు. రాష్ట్రంలోని ప్రతి పేద విద్యార్థి అంతర్జాతీయ ప్రమాణాలతో ఉత్తమ విద్య పొందాలన్న దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం కొనసాగుతుందని ఎమ్మెల్యే వివరించారు. విద్యార్థుల ఆశయాలు, యువత భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం పలు విద్యా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. రెసిడెన్షియల్ స్కూల్‌లలో డైట్ ఛార్జీలను 40!! పెంచి ఉత్తమ పోషణ మెనూను అమలు చేస్తున్నామని, భావ స్వేచ్ఛకు తమ ప్రభుత్వం పూర్తి గౌరవం ఇస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పల్లె సీమల అభివృద్ధికి విద్యే మార్గం. అంతర్జాతీయ పోటీకి తగినట్టుగా ఇంగ్లీష్ మీడియం విద్యా అవకాశాలను విస్తరిస్తున్నామన్నారు. యూనివర్సిటీలలో అవసరమైన సదుపాయాల కోసం, ఓపెన్ ఆడిటోరియంలాంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం సహకరిస్తోందని ఎమ్మెల్యే వివరించారు. విద్యా రంగంలో సమూల మార్పు కోసం మా ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకు సాగుతోందని, యువత భవిష్యత్తు వెలుగులు నింపే దిశగా ప్రతి అడుగూ ప్రగతికి చిహ్నంగా మారుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రమణారెడ్డి, ఇరిగేషన్ ఈఈ ఎలమందయ్య, డీఈ శ్రీనివాస్, మండల స్పెషల్ ఆఫీసర్ చత్రు నాయక్, ఎంపీడీవో ఎస్సీ వెంకన్న, మండల తహసీల్దార్ హనుమంతు శ్రీనివాస్ గౌడ్, ఎంఈఓ గోపియా నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బద్దేల శీను, కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు గడ్డమీది సాయి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు భాస్కర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, నాగార్జున రెడ్డి, రామ్ కిరణ్, బుచ్చిరెడ్డి, లక్ష్మీ తిరుపతి, మైనుద్దీన్ మేకల కాశన్న, రేఖ్య నాయక్, లక్పతి నాయక్, గుర్రం రాములు, వావిళ్ల సలయ్య, పోలం లక్ష్మణ్, మందుల పోశాలు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




## కరెంటు స్తంభం కూలిపోయే ప్రమాదంలో ఉన్న కూడా పట్టించుకోని విద్యుత్ అధికారులు

**ప్రభాతవార్త కేతేపల్లి జూలై 30** నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం గ్రామంలో నిత్యం ఎప్పుడూ రద్దీగా ఉండే ప్రాంతం, సబ్ రోడ్డు ఎమ్మార్వో ఆఫీస్ కి వెళ్లేదారిలో కరెంటు స్తంభం కూలిపోయే ప్రమాదంలో ఉంది గతంలో కూడా ఎన్నిసార్లు అధికారులకు చెప్పిన కూడా పట్టించుకోవడం లేదు, పట్టించుకోని విద్యుత్ అధికారులు జీఎంఆర్ సిబ్బంది, వర్షాకాలంలో కరెంటు స్తంభం వర్షానికి తడిసి నాని పోయే ప్రమాదం ఉంది, ఇటు వాహన దారులకు స్కూలుకు



పోయే పిల్లలకి, విద్యార్థులకు, వ్యవసాయ దారులకు, ఉద్యోగులకు ప్రమాదకరంగా మారింది, గత కొన్ని రోజులుగా వర్షాలు రావడంతో పక్క ఇంటికి వారికి కరెంటుఎర్త్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి, కాలనీ వాళ్లు చెప్తున్నారు, ఎప్పుడూ కూలిపోతుందో, అర్థంకాని పరిస్థితి ఉంది, పట్టించుకోని, గ్రామపంచాయతీ సిబ్బంది, విద్యుత్ అధికారులు, తక్షణమే పాత కరెంటు స్తంభాన్ని తొలగించి కొత్త కరెంటు స్తంభం వేయాలని గ్రామ ప్రజలు కోరుచున్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది, జీఎంఆర్ సిబ్బంది, విద్యుత్, అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## వారసత్వ రాజకీయాల నుండి వాస్తవ రాజకీయాల వరకు గ్రామ సంగ్రామం పిలుస్తోంది

రాచకొండ రమేష్ గౌడ్...!!

**ప్రభాత వార్త కేతేపల్లి జూలై 30** స్థానిక సంస్థల పాలన అనేది నేడు పుట్టింది కాదు, నాటి చోళుల కాలం ప్రత్యేక అభివృద్ధి కమిటీలో తాటాకులపై రాతలు వయస్సు పరిమితి, నిబంధ నలు, కాకతీయుల కాలంలో గొలుసుకట్టు చెరువుల నిర్మాణం, బ్రిటిష్ కాలంలో లార్డ్ రిప్పన్ సంస్కరణలు కాంగ్రెస్ పార్టీ లాహోర్ తీర్మానంలో స్థానిక సంస్థల అంశం ప్రస్తావన, స్వాతంత్రం తర్వాత వివిధ రకాల కమిటీలు, కమిషన్లు 73వ రాజ్యాంగ సవరణ, 2018 పంచాయతీ రాజ్ చట్టాలు వరకు స్థానిక పాలన రూపాలు మారుతూ నిరంతరం ప్రజా సంక్షేమం కోసం మాత్రమే ఉద్దేశంగా ఏర్పాటు చేయబడింది, గ్రామస్థాయిలో ప్రజాస్వామ్యంఅన్ని రకాల పౌర సౌకర్యాలు ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు ప్రభుత్వ శాఖలు అమలుపరుస్తాయి. మనస్సులు మనం పరిష్కరించుకుంటే బాగుంటుందని ఉద్దేశంతో గ్రామపంచాయతీ వ్యవస్థలో సామాన్యులకు అవకాశం ఉంటుంది. స్థానిక సంస్థల ఎలక్షన్లలో స్త్రీలకు 50!! రిజర్వేషన్ మన వ్యవస్థలో ప్రోత్సాహ కారిగా ఉంటుంది, స్థానికంగా మౌలిక సౌకర్యాలు కల్పించడానికి



పంచాయతీలు ఏర్పాటు చేయబడ్డాయి. 18సంవత్సరాలకు ఓటుహక్కుకల్పించి 21 సంవత్సరాలకు గ్రామ పౌరుడిగా బాధ్యత నిర్వహించే వ్యక్తిగా రాజ్యాంగ హక్కు కల్పించింది, గ్రామసభలు:గ్రామసభలు రెండు నెలలకు ఒకసారి నిర్వహించి అభివృద్ధి నివేదికలను బహిర్గతం చేసి ప్రజల ఆలోచనలకు అనుగుణంగా అభివృద్ధి పనులు నిర్వహించిన గ్రామపంచాయతీలు ఫలితాలను కచ్చితంగా సాధించాయి. గ్రామసభలు పారదర్శకత, జవాబు దారితనాన్ని పెంచే విధంగా ఏర్పాటు చేసి గ్రామాధికారులు అందరూ పాల్గొని ప్రజలకు స్వేచ్ఛగా భావాలు వ్యక్తపరిచే విధంగా ఉండాలి, కమిటీలు:గ్రామంలో కమిటీలు చాలా ప్రాముఖ్యం సంతరించుకున్నాయి. ఉత్తర ప్రత్యుత్తరాల కమిటీ, మంచినీరు, పారిశుధ్యం, గ్రామ అభివృద్ధి, గ్రామ చైతన్య కమిటీలలో యువత అందరూ పాల్గొనే లాగా పంచాయతీ వ్యవస్థలోని ప్రథమ పౌరుడు కృషి చేయాలి. దాని ఫలితంగా100!! అక్షరాస్యత, సాంకేతిక పరిజ్ఞానం గలవ్యవసాయం, సంపూర్ణ టీకాలు, సంపూర్ణ పారిశుధ్యం, తాగునీరు, పేదరిక నిర్మూలన వంటివి సాధించబడతాయి, గ్రామ చైతన్య కమిటీలు:ప్రచారం లేని ఉద్యమం రెక్కలు లేని పక్షులాంటిది అనే అంబేద్కర్ అన్నారు అంటే గ్రామం అభివృద్ధి సంక్షేమ పథకాలు విద్యా వైద్యం గురించి వివిధ స్వచ్ఛంద సంస్థలు, మీడియా, చదువుకున్న యువత ద్వారా గ్రామంలోని పౌరులందరికీ చేరేలా కృషి చేయాలి. గ్రామసభ, అభివృద్ధి కమిటీలు, పారదర్శకత, జవాబుదారీతనం, ఉన్నత ఆదర్శాలు గ్రామ అభివృద్ధి తన అభివృద్ధిగా భావించే వ్యక్తిని ప్రజలు తమ నాయకుడిగా రాబోయే స్థానిక సంగ్రామంలో ఎన్నుకోవాలి వారసత్వ రాజకీయాల నుండి వాస్తవ రాజకీయాలకు దగ్గరగా ఉండే వ్యక్తిని గ్రామం ప్రథమ పౌరుడుగా ఎన్నుకోవాలి విద్యార్థి సంఘ నాయకుడు రాచకొండ రమేష్ అన్నాడు.

## మోటార్ సైకిల్ యాత్రను విజయవంతం చేయాలి

**చిట్యాల, జూలై 30, ప్రభాతవార్త** కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారం



కోసం అమరుల యాది లో భాగంగా ఆగస్టు 2 నుండి 18వ తేదీ వరకు జరిపే మోటార్ సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పామను గుళ్ల అచ్చాలు విజ్ఞప్తి చేశారు. స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో బుధవారం కల్లుగీత కార్మిక సంఘం మండల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నార్కట్‌పల్లి మండలం అవురవాణి గ్రామంలోని అమరజీవి భైరుమల్లయ్య విగ్రహం నుండి జిల్లాలోని వివిధ గ్రామాలలోని అమరుల సభలు జరుపుతూ సమస్యల పరిష్కారం కోసం ఈ యాత్ర కొనసాగించనున్నట్లు తెలిపారు. ఈనెల 18న సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకొని నల్లగొండలో ముగింపు సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం నాయకులు మామిడి హనుమంతు, గుణగంటి కృష్ణయ్య, నకరేకంటి రాములు, గుణగంటి సైదులు, నాతి వెంకట్రామయ్య, ఊడుగు సత్తయ్య, పాలకురి వెంకన్న, వెంకటయ్య, కట్టంగూరు శ్రీనివాస్ ఉన్నారు.

## నేడు డిండి ఆర్పీ ఆర్పీ పాఠశాలలో స్పాట్ అడ్మిషన్లు

**డిండి, జూలై 30, ప్రభాతవార్త,** డిండి మండల కేంద్రంలోని ఆర్ పి ఆర్ పి పాఠశాలలో ఇంటర్మీడియట్ బైపిసి, ఎంపీసీ యందు మిగిలిపోయిన సీట్లకు గురువారం రోజున స్పాట్ అడ్మిషన్లు నిర్వహించబడుతుందని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శిరీష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిండి ఆర్ పి ఆర్ పి పాఠశాలలో కేవలం ఎస్సీ కేటగిరీలో సీట్లు మాత్రమే ఖాళీగా తీగా ఉన్నాయని, కావున కేవలం యస్.సి. కేటగిరి వాళ్ళు మాత్రమే జూలై 31 న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు పాఠశాలలో రిజిస్ట్రేషన్ కౌంటర్ యందు తమ పేరు నమోదు చేసుకోవలసినదిగా విజ్ఞప్తి చేశారు. ఒంటి గంటల తరువాత రిజిస్ట్రేషన్ చేయబడదన్నారు.

## లయన్స్ క్లబ్ నవ్య క్లబ్ ల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**ప్రభాతవార్త కేతేపల్లి జూలై 30** నకిరేకల్ లయన్స్ క్లబ్ నవ్య క్లబ్ ల ఆధ్వర్యంలో మండలంలోని గుడివాడ గ్రామంలో సూర్యాపేట లయన్స్ కంటి ఆసుపత్రి వారి సహకారంతోస్థానికగ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఉచిత మెగా కంటి వైద్య శిబిరం. డయాబెటిక్ శిబిరం నిర్వహించారు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నవ్య క్లబ్ అధ్యక్షులు రేపల్లె సతీష్, యాన్ రమాదేవి ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో లయన్స్ ట్రస్ట్ చైర్మన్ ఎన్ రామ్మోహన్‌రావు క్లబ్ కార్యదర్శి సూర్య చంద్రరావు ఉప్పల సంతోష్ , గుడివాడ కేబుల్ టీవీ ఆపరేటర్ అంజయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకుడు లతీఫ్ తదితరులు పాల్గొన్నారు, శిబిరంలో సూర్యాపేట కంటి ఆసుపత్రి విజన్ టెక్నీషియన్ ఆధ్వర్యంలో 90 మందికి పైగా ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు, 59 మందికి డయాబెటిక్ బిపి పరీక్షలు చేశారు కంటి ఆపరేషన్లు అవసరమైన వారిని గుర్తించి అందులో 8 మందిని ఉచితంగా కంటి ఆపరేషన్ చేసేందుకు సూర్యాపేట కంటి ఆసుపత్రికి తీసుకెళ్లారు.



## నల్లగొండ వార్త

# డబల్ బెడ్రూం లబ్ధిదారులకు పట్టాలు వెంటనే ఇవ్వాలి: సిపిఎం

**డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట సాధన కమిటీ కన్వీనర్ డిమాండ్**



**నల్గొండ టౌన్ జూలై 30, ప్రమాద వార్త:** నల్గొండ పట్టణంలోని 552 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర మౌలిక సదుపాయాలు పనులు త్వరితగతిన పూర్తి చేసి లాటరీ ద్వారా ఎంపికైన వారికి ఇంటి పట్టాలు ఇచ్చి స్వాధీన పరచాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు యం డి సలీం, పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవో అశోక్ రెడ్డి ని కలిసి లాటరీ ద్వారా ఎంపికైన డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ప్రొసిడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2017 లో అప్పటి ప్రభుత్వం నల్గొండ పట్టణం ఇల్లు లేని పేదల కోసం 552 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం ప్రారంభించింది 2023 జూలైలో నల్గొండ పట్టణంలో ఇల్లు లేని పేదలందరూ దరఖాస్తు చేయగా విచారణ చేసి అర్హులను ఎంపిక చేసినది. వార్డుల వారీగా అధికారులు ప్రజాప్రతినిధుల సమక్షంలో వీడియో రికార్డ్ చేస్తూ అర్హులందరినీ లాటరీ పద్ధతిలో 552 లబ్ధిదారులను గుర్తించింది. కానీ వారికి ఇప్పటివరకు స్వాధీనపరచలేదని ఆరోపించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తయినప్పటికీ మౌలిక సదుపాయాలు లేక పోవడంతో లబ్ధిదారుల తరఫున సిపిఎం అనేక ఆందోళనలు చేసిన ఫలితంగా ప్రభుత్వం రెండు కోట్లు కేటాయించి అంతర్గత రోడ్లు, విద్యుత్తు, డ్రైనేజీ, మంచినీటి సౌకర్యాల కల్పన కోసం పనులు ప్రారంభించిందని అవి నత్తనడకన నడుస్తున్నాయని ఆరోపించారు. త్వరితగతిన మౌలిక సదుపాయాల పనులు పూర్తిచేసి ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇచ్చి స్వాధీన పరచాలని డిమాండ్ చేశారు 2017లో నిర్మాణం అయినందున శిథిలావస్థకు చేరుతున్నవి అర్హత కలిగి ఇండ్లు లేక పేదలు అవస్థలు పడుతున్నారు. రోజువారి పనులు చేసుకునే నిరుపేదలు అయిన వీరు ఇంటి అద్దెలు కట్టలేక కుటుంబాలు గడుపుకోలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట సాధన కమిటీ కన్వీనర్ మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర జరుగుతున్న పనులు త్వరితగతిన పూర్తి చేసి ఆగస్టు 15 నాటికి ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అందుకోసం ఆగస్టు 5న కలెక్టరేట్ ముందు లబ్ధిదారుల కుటుంబాల అందరితో కలిసి కలెక్టరేట్ ముందు ధర్నా చేయాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు అధికారులు వెంటనే ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇచ్చి స్వాధీన పరచడానికి తగు చర్యలు తీసుకోవాలని లేనియెడల తర్వాత జరిగే పోరాటానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల పోరాట సాధనా కమిటీ కో కన్వీనర్ గంజి నాగరాజు, కమిటీ సభ్యులు ప్రశాంతి, రాజేష్, గౌసియా, సి రాజుద్దీన్, విజయ లక్ష్మి, జయమ్మ, వెంకటమ్మ, లక్ష్మి వెంకటేశం గిరిజ, లాజర్, పార్వతి, జాన్సన్ చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు

# 42 శాతం బీసీ బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టాలి


**హలో బీసీ విద్యార్థి ఛలో ఢిల్లీకి బయలు దేరిన బీసీ విద్యార్థి నాయకులు**



**నల్లగొండ ప్రభాతవార్త జూలై 30 :** 42 శాతం బిసిబిలను పార్లమెంటులో ప్రవేశపెట్టి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్మనబోయిన సైదులు యాదవ్ డిమాండ్ చేశారు. బిసి స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో హలో బీసీ చలో ఢిల్లీ పేరుతో ఆగస్టు 1వ తేదీన న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించే ధర్నాకు వారు బుధవారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాలలో42!! బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్ సమావేశాలలో ఆమోదం తెలిపి 9 షెడ్యూల్ లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ నుండి సుమారు 50 మంది విద్యార్థులు ఢిల్లీకి బయలు దేరామని, తెలంగాణ ఉద్యమం నిర్మాణం దిశగా బీసీ రిజర్వేషన్ ఉద్యమం చేపడుతామన్నారు. తెలంగాణ ప్రాంత బీజేపీ ఎంపీలు కేంద్రం ప్రభుత్వం పై ఒత్తిడి చేసి 9 వ షెడ్యూల్ లో చేర్చే విదంగా బాధ్యత తీసుకోవాలని కోరారు. బీసీ రిజర్వేషన్ అమలు చేయకుండా ముస్లిం ప్రజలు పేరు చెప్పి మాయమాటలు చెప్తున్నారన్నారు. బీసీ రిజర్వేషన్ అనేది బీసీ ప్రజల చిరకాల వంచ అని, బీసీ హక్కులను, బీసీ లకు సామాజిక, ఆర్థిక రాజకీయ, విద్య, ఉద్యోగాలు లో అవకాశాలు కల్పించాలి అంటే బీసీ బిల్లును తక్షణమే 9 షెడ్యూల్ లో పెట్టాలని కోరారు. ముఖ్యంగా సుప్రీం, హైకోర్టు న్యాయం వ్యవస్థల లో బీసీ రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో నాయకులు భారీ అశోక్, లింగం యాదవ్, రమేష్, గణేష్, సురేష్, సురేష్, అభి, శంకర్, పరమేష్, నవీన్, కార్తీక్, గణేష్, శశి, నరేష్, యాదగిరి, సుమన్, వినోద్ పాల్గొన్నారు.

# ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ఆర్గనైసింగ్ సెక్రటరీ గా వడ్డెబోయిన సైదులు

*నల్లగొండ ప్రభాతవార్త జూలై 30 :*



కాంగ్రెస్ పార్టీ ఐఎన్టీయూసీ తెలంగాణ రాష్ట్ర ఆర్గనైసింగ్ సెక్రటరీ గా నల్గొండ పట్టణానికి చెందిన వడ్డబోయిన సైదులును నియమించారు. నియామక పత్రాన్ని సంఘం జాతీయ అధ్యక్షులు, మాజీ కార్మిక శాఖ మంత్రివర్యులు, మాజీ ఎంపీ సంజీవ రెడ్డి చేతుల మీదుగా వడ్డెబోయిన సైదులుకు అందజేశారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ కార్మికుల హక్కులు, సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. నా నియామకానికి సహకరించిన సంజీవ రెడ్డి, సత్యజిత్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఆర్డీ చంద్రశేఖర్, ఎరగాని నాగన్న గౌడ్, ఇతర రాష్ట్ర నాయకత్వానికి, మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# క్రీడాకారిణులను సన్మానించిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి

*నల్లగొండ, ప్రభాతవార్త, జూలై 30 :*



నార్వేలో జరుగుతున్న స్లంసాకర్ హోమ్ లెస్ ఇంటర్నేషనల్ వరల్డ్ కప్ కి నల్లగొండ జిల్లా నుండి ఎన్నిక కాబడిన క్రీడాకారినీ లావణ్యను ఫిఫా అకాడమీకి ఎన్నిక కాబడిన క్రీడాకారిణి పవిత్రను బుధవారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమములో ఫుట్బాల్ కోచ్ కే. దాసు, సునీత, రజిత , రఫీ జాతీయ స్థాయి క్రీడాకారులు సిద్ధార్థ, సోనీ, సాగర్ పాల్గొన్నారు.

# పదవీవిరమణ పొందిన పోలీసు అధికారుల సేవలు అభినందనీయం

**ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్**



**నల్లగొండ ప్రభాతవార్త జూలై 30 :** పదవి విరమణ పొందిన పోలీసు అధికారులు ఏళ్ల తరబడి పోలీస్ శాఖకు సేవలు అందించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. జిల్లా పోలీసు శాఖలో దాదాపు 38 సంవత్సరాల పాటు పని చేస్తూ పదవి విరమణ పొందిన ఏఎస్ఐ లు దేవసాయం, ప్రభాకర్ రెడ్డి లను జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం ఘనంగా సత్కరించి వారు పోలీసు శాఖకు అందించిన సేవలను కొని యాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందిస్తూ పదవి విరమణ పొందడం అబి.నందనీయం అని అన్నారు. మీ సేవలు, అనుభవాలు పోలీస్ శాఖకు చాలా అవసరం ఉంటాయని అన్నారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది సహజం అని, పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని అన్నారు. పదవి విరమణ పొందిన అనంతరం కూడా పోలీసు కుటుంబ సభ్యులేనని, ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు ఉన్నా ఎల్లప్పుడు అండగా ఉంటామని అన్నారు. అనంతరం వారికి అందవలసిన ఆర్థిక సదుపాయాలను అందజేశారు. కార్యక్రమంలో పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీలత మృతికి కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలి



**నల్లగొండ టౌన్ జూలై 30, ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లా కేంద్రంలో దళిత యువతి శ్రీలత అనుమానాస్పద మృతికి కారణమైన నాగరాజు అనే నిందితుడిని కఠినంగా శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండ ప్రభుత్వ దవాఖానాలో బుధవారం జరిగిన పోస్ట్మార్టం సందర్భంగా శ్రీలత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆయన మీడియాతో మాట్లాడుతూ.. శ్రీలత మృతి హత్యా? ఆత్మహత్యా? అన్న విషయాన్ని పోలీసు యంత్రాంగం నిగ్గు తేల్చాలని ప్రేమ పేరుతో పెళ్లి చేసుకుంటానని నమ్మించి, కులం అడ్డుగా వచ్చిందని దళిత యువతిని హత్య చేశారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారని పేర్కొన్నారు. శ్రీలత ను బంగ్లాలోకి తీసుకెళ్లి మత్తుమందు ఇచ్చి చంపి ఉరివేశారని కొందరు చెబుతున్నారని ఇది పరువు హత్యగా భావించాలి. ఈ ఘటనకు బాధ్యులైనవారిపై ఖచ్చితంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేసి హత్య నేరంగా విచారించి శిక్షించాలి అని కోరారు. ఇటీవలి కాలంలో రాష్ట్రంలో దళితులపై జరిగే పరువు హత్యలు, కులహత్యలు పెరుగుతున్నాయని, ముఖ్యంగా దళిత మహిళలపై అత్యంత క్రూరంగా హింస కొనసాగుతోందని తీవ్రంగా ఖండించారు. శ్రీలత కుటుంబానికి ప్రభుత్వ సహాయం కల్పించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు.

# కైలాసపురంలో నాగుల పంచమి వేడుకలు ,లక్ష్మీ నారాయణ కళ్యాణం

**యాదగిరిగుట్ట జూలై 30 ప్రభాతవా ర్త**

యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామ సమీపంలోని కైలాసపురం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం లో మంగళవారం ఉదయం నుంచి రాత్రి వరకు వార్షికోత్సవ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా ఆంధ్ర తెలంగాణ భక్తజనులు హాజరు కాగా సాంప్రదాయబద్ధంగా జరిగాయి. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి విజయలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు, శ్రీ లక్ష్మి నారాయణ





కళ్యాణం, నాగుల పంచమి వేడుకలు, సామూహిక కుంకుమ అర్చన, బోనాలు సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు మహా అన్న ప్రసాదం అందజేశారు ముఖ్యఅతిథిలుగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బా చంద్రశేఖర్ గుప్తా , హైదరాబాద్ ఉప్పల్ శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ నాగులూరి సుజాత అశోక్ దంపతులు, ఐ వి ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జులకంటి అశోక్ గుప్త, యాదాద్రి భువనగిరి జిల్లా ఐ వి ఎఫ్ వాణిజ్య కమిటీ చైర్మన్ బోనగిరి చంద్రశేఖర్ గుప్తా దంపతులు, ఈసీఐఎల్ రేణికుంట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ధర్మకర్త హైదరాబాదుకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త వై నరేందర్ రెడ్డి సరిత దంపతులు, కాచారం గ్రామ తాజా మాజీ సర్పంచ్, కొండం అరుణ అశోక్ రెడ్డి, తాజా మాజా ఎంపీటీసీ సుగుణ రాంరెడ్డి, ప్రముఖ కాంగ్రెస్ నాయకులు పలుగుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ, ఈసీఐఎల్ కు చెందిన వేముల ప్రభాకర్ గౌడ్ పుష్పలత, ధర్మేంద్ర చారి స్వప్న దంపతులు, ఉప్పల ప్రవీణ్ కళ్యాణి దంపతులు, దుప్పల దేషారెడ్డి రజిత దంపతులు , మార్కండేయ కమిటీ సభ్యులు పార్వతీ సోమరాజులు, రఘునాథ పుర వాస్తవ్యులు బిజ్జాల విశ్వనాథం గుప్తా, చంద్రశేఖర్, నల్గొండ జిల్లా రజక సంఘం నాయకులు రెడ్డిపల్లి సైదులు దంపతులు, యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంకి చెందిన ఐవిఎఫ్ నాయకులు లెంకల పల్లి శ్రీనివాస్ ఉప్పగల నరసింహులు , వుప్పగల శ్రీనివాస్ వి హరికృష్ణ , శ్రీ సాయి జూనియర్స్ అధినేతలు విష్ణు , రఘునాథమ్లు , రాజపేట మండల జర్నలిస్టు ఫోరం అధ్యక్షుడు ఉప్పల రమేష్, రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం యువజన విభాగ అధ్యక్షులు నంగునూరు రాజు, గజ్వేల్ ఆర్యవైశ్య నాయకుడు అయిత సత్యనారాయణ గుప్తా, రాజా మార్కండేయ సినిమా మేనేజర్ కాసం రామగుప్త, సినీ నిర్మాత సామా శ్రీధర్ ప్రశాంతి దంపతులు తదితరులు పాల్గొన్నారు.

సామూహిక కుంకుమార్చనలు నాగుల పంచమి పురస్కరించుకొని పుట్ట వద్ద మహిళల ప్రత్యేక పూజలు, బోనాలు, కళ్యాణ మహోత్సవం, కార్యక్రమాలు విశేషంగా జరిగాయి. ఉత్సవాల సందర్భంగా ఆలయము



పచ్చని తోరణాలు విద్యుత్ దీపాలు పూలమాలలతో సుందరంగా అలంకరించారు. ప్రజల సంక్షేమం కోసం వేట అంజయ్య స్వామి విజయలక్ష్మి దంపతులు నిర్వహిస్తున్న ఉత్సవాల ను అభినందిస్తూ పాల్గొన్న పలువురు పుణ్య దంపతులను సత్కరించి ఆశీర్వాదం పొందారు. నిస్వార్ధంగా అంజయ్య స్వామి దంపతులు చేస్తున్న సేవలను అందరూ కొనియాడారు.

# పెరటి తోటల పెంపకం పై అవగాహన

**గరిడేపల్లి,జూలై 30,ప్రభాతవార్త :**

పెరటి తోటల పెంపకం పై మండలంలోని గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో బుధవారం అంగన్వాడి టీచర్స్ కు అవగాహన కల్పించారు. మండలంలోని 74 అంగన్వాడి కేంద్రాలకు సంబంధించిన టీచర్స్ కు పెరటి తోటల పెంపకం పై శిక్షణతో పాటు అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ శాస్త్రవేత్త డి నరేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పిల్లలలో పోషక ఆహార సమస్యలు తలెత్తుతున్నాయని, పిల్లలు పోషక ఆహార సమస్యలను పరిష్కరించేందుకు అన్ని రకాల పోషకాలు ఉండే పెరటి తోటల



పెంపకంపై ఆయన వివరించారు.ఎలాంటి పెరటి తోటలు పెంపకం చేపట్టాలో వాటిపై శిక్షణ అందించారు.ఉద్యాన శాస్త్రవేత్త సిహెచ్ నరేష్ మాట్లాడుతూ పుష్కలమైన పోషకాలతో సమృద్ధిగా ఉండే ప్రకటి తోటల పెంపకం ఏ విధంగా చేపట్టాలో పవర్ ప్రజెంటేషన్ ద్వారా ఆయన వివరించారు.చిన్న స్థలాలలో దానికి తగిన పంటలను ఎంచుకోవడం వాటిని సమర్థవంతంగా పెంపకం చేపట్టడం లాంటి విషయాలపై ఆయన వివరించారు.గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ఎన్ సుగంధి మాట్లాడుతూ పిల్లలకు పోషకాహారం సమృద్ధిగా అందించేలా మహిళలు చర్యలు చేపట్టాలని కోరారు.పోషకాలకు సంబంధించి తొమ్మిది రకాల కలిగిన కూరగాయలను, సీడ్ కిడ్స్ ను అంగన్వాడి టీచర్స్ కు అందించారు.కార్యక్రమంలో హుజూర్‌నగర్ సిడిపిఓ వెంకటలక్ష్మి, గడేపల్లి మండల ఇన్చార్జి రేవతి, కెవికె శాస్త్రవేత్తలు డాక్టర్ పి అక్షిత్, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవేంకటేశ్వర వ్రతములు



**మేళ్లచెరువు జూలై 30 ప్రభాతవార్త**

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకృష్ణ ఆలయంలో శ్రావణ తొలి బుధవారం సందర్భంగా శ్రీవేంకటేశ్వర వ్రతములు, సూర్యషష్టి వ్రతములు, అభిషేకములు, అర్చనలు, మంగళ హారతు లు, దైవ నామస్మరణ భజనలు, కీర్తనలు, పల్లకీ సేవలు, గుడిసే వలు, విశేష అర్చనలు, ప్రత్యేక పూజాకార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తు వెంకట ప్ర సాదాచార్యులు,చెట్లూరి వాసుదేవాచార్యులు,బట్టర్ శేషు,స్వర్ణ యాజి వెంకట నారాయణ, వామదేవ శివాచార్య,మారేపల్లి పవన్‌కుమారాచార్యులు,ా భక్తులు పాల్గొన్నారు.

## వెంకటరామాపురంలో ఉపాధి హామీ గ్రామసభ



**మేళ్లచెరువు జూలై 30 ప్రభాతవార్త**

మండలంలోని వెంకటరామాపురం గ్రామంలో బుధవారం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 2024..25 పనులపై సామాజికతనిఖీ బృందం, సోషల్ ఆడిట్ వారి ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించారు. సంవత్సర కాలంలో ఉపాధి నిధులు రూ.17 లక్షల 51 వేల 723లుతో జరిగిన 26 పనులను ప్రజలకు వివరించారు. ఈ సభలో సోషల్ ఆడిట్ బిఆర్‌పి వంశీ,టెక్నికల్ అసిస్టెంట్ అశ్విని,గ్రామ కార్యదర్శి ఆకాశపు పవన్‌కుమార్,కిన్నెర నాగరాజు, కోటేశ్వరి, నాగార్జున,రాంరెడ్డితోపాటు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్సై పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదు



**మునగాల జులై 30 ప్రభాతవార్త**

మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్న ఎస్సై ప్రవీణ్ కుమార్ పై గత మంగళవారం ఓ వర్గానికి చెందిన సంఘ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని సామాజిక కార్యకర్త జిల్లేపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలో బుధవారం స్థానిక అంబేద్కర్ అంబేద్కర్ విగ్రహం వర్ధ నిర్వహించిన నిరసన చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని గణపవరం గ్రామంలో చెరువు శిఖం భూమి వివాదంలో ఇటీవల చోటు చేసుకున్న కేసు నమోదు విషయంలో అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు ఎస్సై పై వచ్చిన ఆరోపణలు అసత్యమని ఆయన అన్నారు.కొంత మంది వ్యక్తులు తమ స్వలాభం కోసం కావాలని ఎస్ఐపై ఆరోపణలు చేస్తూ నిరసన చేయడం విడ్డూరంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కాలే సామిల్, కొమ్ము ఈదరావు, రషీద్, మన్సూర్, లంజపల్లి శ్రీను, తక్కలపాటి సాయికుమార్, నాగుల్ పాషా, పనస శంకర్, దొంగరి అప్పారావు, నాగరాజు, జిల్లేపల్లి. వినయ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఐ ఎన్ టి యు సి కార్మిక సంఘం లో చేరిక



**హుజూర్ నగర్ టౌన్, జులై 30, ప్రభాత వార్త :**

హుజూర్నగర్ పట్టణానికి చెందిన సిఐటియు కార్మిక సంఘం రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ నాయకుడు బైరు బాలయ్య తన అనుచరులతో కలిసి బుధవారం ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగని నాగన్న గౌడ్ సమక్షంలో ఐ ఎన్ టి యు సి యూని యన్ లో చేరారు. ఈ సందర్భంగా ఐ ఎన్ టి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర గాని నాగన్న గౌడ్ మాట్లాడుతూ ఐ ఎన్ టి యు సి కార్మిక యూనియన్ అన్ని వర్గాల కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి సహకారంతో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఐ ఎన్ టి యు సి నియోజ కవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురవ య్య, బ్లాక్ అధ్యక్షుడు చిట్యాల అమ ర్ నాథ్ రెడ్డి, మండల అధ్యక్షులు మేళ్ల చెరువు ముక్కంటి పట్టణ అధ్యక్షులు పాశం రామరాజు, పారు బాయిల్డ్ రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు చలికంటి జానయ్య, ప్రధాన కార్యదర్శి మేక పోతుల వీరబాబు గౌడ్, నాయ కులు సోమగాని బాలకృ ష్ణ గౌడ్ తది తరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 1న బీసీ ఐక్య కులాల సమావేశం

**నేరేడుచర్ల,జూలై30,ప్రభాతవార్త:**



ఆగస్టు ఒకటవ తేదీన నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అన్ని బీసీ కులాల ముఖ్య నాయకుల సమావేశాన్ని స్థానిక జాన్‌పహాడ్ రోడ్డులో గల విశ్వబ్రాహ్మణ సత్రంలో నిర్వహిస్తున్నట్లు జిల్లాబీసీ నేత ధనుంజయ నాయుడు బుధవారం తెలిపారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే అవసరం పై ఈ సమావేశంలో చర్చించి భవిష్యత్తు కార్యక్రమాన్ని రూపొందించనున్నామని చెప్పారు.బీసీలు 42 శాతం రిజర్వేషన్లు సాధించలేకపోతే బీసీలు మరో 10 సంవత్సరాలు పాటు వెనుకబాటు తనానికి గురువుతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే పట్టణ అభివృద్ధి కొరకు బీసీలు చేయాల్సిన పోరాట గురించి కూడా చర్చించనున్నామని ఆయన తెలిపారు.బీసీ సమావేశానికి అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# స్థానిక సమరానికి సన్నద్ధంగా ఉండండి

త్రిపురారం. ప్రభాతవార్త:



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, ప్రజా సమస్యలపై ప్రజలతో కలిసి పోరాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు సమాధానంగా ఉండి తమ సత్తా చాటాలని బారాస శ్రేణులకు సాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ స్థానిక సంస్థల ఎన్నికలపై దిశా నిర్దేశం చేశారు. బుధవారం మండల కేంద్రంలో పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి, ఆరు గ్యారెంటీలకు పాతర వేసి, 420 హామీలను గాలి వదిలేసిందన్నారు. దీనిపై ప్రజాక్షేత్రంలో పార్టీ శ్రేణులు ప్రజలకు వివరించి స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు గెలిపించేలా చూడాలన్నారు. కులగణన గణాంకాల ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి సత్వర మే స్థానిక సంస్థ ల ఎన్నికలు నిర్వహించాలన్నారు. పార్టీ సీనియర్ నాయకులు అలవాలపాడు గ్రామానికి చెందిన బొల్లి గొర్ల నర్సయ్య, కామారెడ్డి గూడెం కి చెందిన గుండెబోయిన నాగయ్య కుటుంబాలను పరామర్శించి వారి చిత్రపటాలకు పూలమాలవే సి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అడ హక్ కమిటీ అధ్యక్షులు పామోజు వెంకటాచారి, ఏఎంసీ మాజీ చైర్మన్ కామర్ల జానయ్య,ఫాక్స్ వైస్ చైర్మన్ గుండె పోయిన వెంకటేశ్వర్లు, నాయకులు అనుముల శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బైరం కృష్ణ, చెన్ను సుందర్ రెడ్డి, దైద రవి, జంగిలి శ్రీనివాస్, పోలగాని నరసింహ గౌడ్ తదితరులున్నారు.

# నాణ్యమైన ఉత్పత్తు ల ఎగుమతుల ద్వారా అధిక లాభాలు

త్రిపురారం. ప్రభాతవార్త:



రైతులు నాణ్యమైన ఉత్పత్తుల ఎగుమతుల ద్వారా అధిక లాభాలు పొందవచ్చని ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ ఎం యాకాద్రి అన్నారు. మండలంలోని కంప సాగర్ కృషి విజ్ఞాన కేంద్రాన్ని ఆయన బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రదర్శనక్షేత్రాలను సందర్శించి శాస్త్రవేత్తలకు పలు సూచనలు చేశారు. కె వి కే లో జరిగిన వ్యవసాయ, ఉద్యానవన పంటల ఎగుమతి అవకాశాలపై ఏపీ ఈ డి ఏ వారి శాఖలతో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రైతులు అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని వ్యవసాయంతో పాటు వ్యవసాయ అనుబంధ రంగాలను ఎంచుకోవడం, తక్కువ పెట్టుబడి తో ఎక్కువ ఫ లసాయం పొందే విధానాలను ఎంచుకోవాలన్నారు. నేరుగా వరి విత్తే పద్ధతి ద్వారా కూలీల కొరతను నివారించడంతోపాటు లేక రకాల ప్రయోజనాలు పొందవచ్చన్నారు. అనంతరం మండల కేంద్రంతో పాటు మర్రిగూడ గ్రామాలలో నేరుగా వరి విత్తిన క్షేత్రాలను పరిశీలించి రైతుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల సమన్వయకర్త డాక్టర్ రాజ్ కుమార్, శాస్త్రవేత్తలు డాక్టర్ చంద్రశేఖర్, హిమబిందు, రాములమ్మ తదితరులున్నారు.

# ఆర్యవైశ్య రాజకీయ రణభేరి బహిరంగ సభను జయప్రదం చేయండి

తుంగతుర్తి. జూలై 30. ప్రభాతవార్త:



హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఆగస్టు 3న జరిగే ఆర్యవైశ్య రాజకీయ రణభేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద సభ పోస్టర్ ను ఆర్యవైశ్య నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం పెన్షనర్స్ భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యులు రాజకీయ చైతన్యం కలిగి ఉండాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో పోటీ చేయాలని పిలుపునిచ్చారు. ఆర్యవైశ్యులకు జనాభా ప్రాతిపదికన రాబోయే స్థానిక సంస్థలు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు కూడా టికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండలం నుంచి పెద్ద సంఖ్యలో బయలుదేరి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తాటికొండ సీతయ్య, క్రమశిక్షణ సంఘం చైర్మన్ బండారు రాజా, నూనె నాగయ్య, మహంకాళి సోమయ్య, ఈగ నాగన్న,ఒరుగంటి శ్రీనివాస్, బండారు దయాకర్, ఈగ లక్ష్మయ్య, గోపారపు సత్యనారాయణ, కేదారి, సోమయ్య, మాశెట్టి వెంకన్న, ఈగ శ్రీనివాస్, శ్రీహరి, వీరయ్య, రాజు, నాగన్న, సురేష్, సోమన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బిసీలకు రిజర్వేషన్ల కొరకు ఉద్యమాన్ని ఉధృతం చేయాలి

సూర్యాపేట టౌన్, జూలై 30, ప్రభాతవార్త

:బిసీలకు 42 శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థల్లో కల్పించేలా ఉద్యమాన్ని ఉధృతం చేయాలని,రిజర్వేషన్లను బీజేపీ వ్యతిరేకించడం అన్యాయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రముఖ వైద్యులు డాక్టరు ఊర రామ్మూర్తి యాదవ్, తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంట్ల ధర్మార్జున్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందారి డేవిడ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మహావీర్ ఫుడ్ కోర్ట్ లోని మినీ ఫంక్షన్ హాల్ లో బుధవారం జన సేవా సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు తగుళ్ల జనార్ధన్ యాదవ్ ఆధ్వర్యంలో బీసీలకు స్థానిక సంస్థలతో పాటు అన్ని రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం కామారెడ్డి డిక్లరేషన్ కు అనుగుణంగా కుల గణనతోపాటు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ క్యాబినెట్ తీర్మానించడం హర్షణీయమని తెలిపారు. ఈ రిజర్వేషన్లను ముస్లింలకు 10 శాతం వర్తిస్తాయనే సాకుతో బిజెపి పార్టీ రిజర్వేషన్ల ఆర్డినెన్స్ బిల్లును ఆమోదించకుండా అడ్డుకోవడం బీసీలను మోసం చేయడమేనని విమర్శించారు. గతంలో కూడా బిజెపి రథసారథులు వాజ్ పయ్, అద్వానీ, నేటి ప్రధాని నరేంద్ర మోడీ రిజర్వేషన్లపై నోరు మెదపకపోవడం విడ్డూరమన్నారు. మండల్ కమిషన్ కల్పించిన ఓబీసీలకు ఇరవై ఏడు శాతం రిజర్వేషన్లు కూడా పూర్తిగా అమలు కాకుండా నాటి నుంచి నేటి వరకు పాలకులు అడ్డుకోవడం శోచనీయమని అన్నారు. బిఆర్ఎస్ హయాంలో కూడా బీసీలకు తీరని అన్యాయం జరిగిందని తెలిపారు. తమిళనాడు తరహాలో తెలంగాణ రాష్ట్రం బీసీలకు రిజర్వేషన్ లు కల్పించాలని కోరారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచినా కానీ బీసీల జీవితాల్లో మార్పు రాలేదన్నారు కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, బహుజన మహాసభ నాయకులు వెంకట్, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు సైదులు, జై భారత్ రాష్ట్ర నాయకులు గుండు వెంకన్న, యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు మర్యాద సైదులు యాదవ్, తెలంగాణ విద్యార్థి వేదిక రాష్ట్ర నాయకులు సందీప్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బొల్లెద్దు వినయ్, బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షులు భద్రబోయిన సైదులు, యాదవ రాజ్యాధికార సాధన సమితి నాయకులు బడుగుల నాగార్జున్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు కోల కర్ణాకర్, జన సమితి విద్యార్థి సంఘం నాయకులు బొమ్మగాని వినయ్, జన సేవా సమితి నాయకులు మల్లేష్, శివ, సాయి తదితరులు పాల్గొన్నారు



## మిర్యాలగూడ వార్త

# అంగన్వాడీ టీచర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

త్రిపురారం.ప్రభాతవార్త:



మండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్ గా పని చేస్తున్న చిరుమర్రి హేమలత మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం ఆమె కుటుంబాన్ని దామర చర్ల సిడిపిఓ చంద్రకళ పరామర్శించే మృతురాలి కుటుంబానికి దహన సంస్కారాల నిమిత్తం 20వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా బాది త కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. ఆమె వెంట ఐసిడిఎస్ సూపర్వైజర్ గోపిశెట్టి మల్లేశ్వరి, అంగన్వాడీ టీచర్ నే తి శై లజ తదితరులున్నారు.

# పిల్లల సంరక్షణ బాధ్యత గా వ్యవహరించాలి

మిర్యాలగూడ. జూలై 30 ప్రభాతవార్త



పిల్లల సంరక్షణలో తల్లి దండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని ముస్కాన్ ఎస్సై శ్రీనివాస్ సూచించారు. ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ పోస్టర్లను బుధవారం మిర్యాలగూడ రైల్వే స్టేషన్లో ఆవిష్కరించి మాట్లాడారు. 18 సంవత్సరాలలోపు బాల బాలికలు ఎక్కువగా అక్రమ రవాణాకు గురవుతున్నారన్నారు. తల్లిదండ్రులు ప్రయాణ సమయంలో పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వాళ్ళ రాక పోకలు పర్యవేక్షి ంచాలని కోరారు. అనుమానిత వ్యక్తులు అనుసరిస్తే తల్లిదండ్రులకు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాము, లక్ష్మణ్, కవిత. ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# సీఎమ్మార్ బకాయిలు ఉంటే కేటాయింపులు ఇవ్వొద్దు

సూర్యాపేట జూలై 30 ప్రభాతవార్త:



సీఎమ్మార్ ధాన్యం పెండింగ్ ఉన్న మిల్లులకు వచ్చే సీజన్ లో ఎట్టి పరిస్థితుల్లో కేటాయించేది లేదని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ స్పష్టం చేశారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పౌర సరఫరాల శాఖ అధికారులతో అదనపు కలెక్టర్ పి.రాంబాబుతో కలిసి 2023 24 పెండింగ్ పై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమీక్షి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బకాయిలు పెండింగులో ఉన్న మిల్లర్లు గడువులోగా సీఎమ్మార్ ధాన్యాన్ని అందించాలని ఆదేశించారు.. సీఎమ్మార్ పెండింగ్ ఉన్న మిల్లర్లకు వచ్చే సీజన్ లో సీఎమ్మార్ కేటాయించేది లేదన్నరు.. బకాయి ఉన్న మిల్లర్లు 100శాతం బ్యాంక్ గ్యారెంటీ ఇస్తేనే ఆ మిల్లులకు సీఎమ్మార్ ధాన్యాన్ని కేటాయించడం జరుగుతుందని తెలిపారు. మిల్లర్లు సీఎమ్మార్ ధాన్యాన్ని వేగంగా అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఎస్ఓ మోహన్ బాబు, ఏసీఎస్ఓ శ్రీనివాస్ రెడ్డి,ఎయం బెనర్జీ, డీటీలు ఆర్పైలు పాల్గొన్నారు.

## కబ్జాలకు గురవుతున్న చెరువులను పరిరక్షించాలని ఉపసభాపతికి వినతి



**నేరేడుచర్ల, జూలై 30, ప్రభాతవార్త:** కబ్జాలకు గురవుతున్న చెరువులను పరిరక్షించాలని శాసనమండలి ఉపసభాపతి బండ ప్రకాష్ కు తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా మత్స్యసహకార సంఘం ప్రమోటర్ పెరబోయిన వీరయ్య వినతి పత్రాన్ని అందజేశారు. ఉచిత చేపపిల్లలు పంపిణీ కన్న కబ్జాకోరల నుండి చెరువులను కాపాడడమె ముఖ్యమని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మత్స్యకారులను ప్రోత్సహించడం కోసం ఉచిత చేప పిల్లల పంపిణీ చేపట్టడం హర్షనీయమే కానీ పంపిణీ చేసే చేప పిల్లల్లో పూర్తి నాణ్యతా లోపంతో పంపిణీ జరుగుతుండటంతో మత్స్యకారులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఉచిత చేప పిల్లల పంపిణీ కాకుండా సొసైటీలకు సబ్సిడీ ఇచ్చే మొత్తాన్ని ఆయా సొసైటీలకు అందజేస్తే వాటికి తోడు అదనంగా కొంత డబ్బును కలుపు కొని నాణ్యమైన చేప పిల్లలను కొనుగోలు చేస్తార ని పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న ఊర చెరువులు ఎక్కువచోట్ల కబ్జాలకు గురవుతున్నాయని పలుమార్లు ఉన్నతాధికారుల కు విన్నవించినా చర్యలు తీసుకోకపోవడంతో కబ్జాదారులు యదేచ్ఛగా ప్రతి సంవత్సరము చెరువు నీరు తగ్గిన సమయములో కబ్జాలు చేస్తున్నారని, వీటి పరిరక్షణ కోసం హైడ్రా మాదిరిగా కబ్జాల నుండి చెరువులకు హద్దులను ఏర్పాటు చేసి రక్షించాలని కోరారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ లీజు వసూళ్ళ విషయములో వ్యత్యాసాలు ఉన్నాయని విస్తీర్ణం ఒకటే ఉన్నప్పుడు లీజుల్లో వ్యత్యాసం వల్ల సొసైటీలకు ఆర్థిక భారం పడుతుందని, ఒకే లీజు పద్ధతిని ప్రవేశపెట్టేలా చూడాలని వినతిపత్రంలో కోరారు.

## ముక్యాల మేజర్ కు సాగునీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలి

**హుజూర్‌నగర్ టౌన్, జులై 30, ప్రభాతవార్త:**



నాగార్జునసాగర్ ఆయకట్టు కింద ఉన్న ముక్యాల బ్రాంచ్‌కెనాల్ కు వెంటనే నీటిని విడుదల చేసి రైతుల సాగునీటి సమస్యను పరిష్కరించాలని భారతీయ జనతాపార్టీ పట్టణ అధ్యక్షుడు కొండ హరీష్‌గౌడ్ అన్నారు. బిజెపి పార్టీ ఆధ్వర్యం లో బుధవారం ముక్యాల బ్రాంచ్ మేజర్ కెనాల్ ఆయకట్టు ప్రాంతానికి సాగునీటిని విడుదల చేయాలని కోరుతూ హుజూర్‌నగర్ ఆర్డిఓ వి శ్రీనివాసులకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బీజేపీ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొండ హరీష్‌గౌడ్ మాట్లాడుతూ సాగర్ ఆయకట్టు ప్రాంతమైన హుజూర్‌నగర్ నియోజకవర్గం కు ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నప్పటికీ సాగర్ కాలువ నీటిని విడుదల చేయకపోవడం అన్యాయమన్నారు. నీటి విడుదల చేయకపోవడం వల్ల ఆయకట్టు కింద రైతులు నార్లు పోయాల వద్దా అనే సందిగ్ధంలో ఉన్నారని అలాగే ఎక్కువ మంది రైతులు నార్లు పోసుకొని అవి ఎండిపోయి నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. వేసవికాలం లో కాల్వల మరమ్మతు పనులు చేయకుండా మిన్నకుండి వ్యవసాయ పనులు జరిగే సమయంలో కాలువల మరమ్మత్తుల పేరుతో సాగునీటి విడుదలను జాప్యం చేయడం సరైన విధానం కాదన్నారు. ప్రస్తుతం జరుగుతున్న కాలువ ఆధునికీకరణ పనులు సైతం నాసిరకంగా ఉన్నాయని అధికారుల పర్యవేక్షణ కొరవడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గుండా గోపీ ఉపాధ్యక్షుడు విజయ్, గుండా నాగరాజు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు అందని వేతనాలు

**గరిడేపల్లి, జూలై 30, ప్రభాతవార్త:**



మండలంలోని 14 గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు అందకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని సిఐటియు జిల్లా నాయకులు షేక్ యాకూబ్ అన్నారు. గరిడేపల్లిలోని ఎమ్మెస్ భవనంలో బుధవారం గ్రామపంచాయతీ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సిఐటియు పోరాటాల ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా జూలై 8 తేదీన పంచాయతీ కార్మికులకు వేతనాలను విడుదల చేశారని తెలిపారు. గరిడేపల్లి మండలంలోని 32 గ్రామ పంచాయతీలలో14 గ్రామ పంచాయతీ కార్మికులకు వారి అకౌంట్లో నేటికీ వేతనాలు పడలేదన్నారు. దీంతో వారి కుటుంబాలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి వేతనాలు అందని కార్మికుల ఎకౌంట్లు మార్చి రెండు రోజుల్లో వారికి వేతనాలు అందే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో చారి, నరసయ్య, కొండ సైదులు, మేరమ్మ, చుక్కమ్మ, నాగరాజు, దామోదర్, ప్రమీల పాల్గొన్నారు.

## బ్లాస్టింగ్ పై చర్యలు తీసుకోవాలంటూ రాస్తారోకో

**గరిడేపల్లి, జూలై 30, ప్రభాతవార్త:**



మండలంలోని కంకర మిల్లులలో బ్లాస్టింగ్ నిర్వహణపై చర్యలు తీసుకోవాలంటూ కీతవారిగూడెం లో అఖిలపక్షం ఆధ్వర్యంలో బుధవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంకర మిల్లులో రాత్రి సమయంలో బ్లాస్టింగ్ చేస్తుండటంతో భారీ శబ్దాలు వస్తున్నాయని కొన్నిసార్లు విషవాయువులు వెలువడి గ్రామంలోకి రావడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కీతవారిగూడెం గ్రామ శివారులో ఉన్న శ్రీనివాస స్టోన్ క్రషర్ మిల్లులో ఇటీవల బ్లాస్టింగ్ చేసిన సమయంలో భారీ శబ్దాలతో పాటు విషవాయులు వెలువడి గ్రామాల్లోని ప్రజలు కొద్దిసేపు ఊపిరి ఆడక ఉక్కిరి బిక్కిరి అయ్యారని తెలిపారు. గత రెండేళ్లుగా కంకర మిల్లులలో రాయిని సేకరించుటకు గాను ఎక్కువ మోతాదులో పేలుడు పదార్థాలు తెచ్చి బ్లాస్టింగ్ చేస్తున్నారని వారు ఆరోపించారు. దీంతో కంకర మిల్లుల చుట్టూ ఉన్న వ్యవసాయ భూములు భూసారములు కోల్పోయి బోర్లు పూడిపోతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని అనేకసార్లు కంకర మిల్లుల యాజమాన్యాలకు చెప్పినప్పటికీ పట్టించుకోవడంలేదని అన్నారు. ఈనెల 26వ తేదీన బ్లాస్టింగ్ చేసిన సమయంలో భారీ శబ్దాలు రావడమే గాక విషవాయువులు గ్రామంలోకి వ్యాపించడంతో ప్రజలు తీవ్రఇబ్బందులు పడ్డారని తెలిపారు. ఈ విషయంపై అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ మరుసటి రోజు కూడా బ్లాస్టింగ్ చేపట్టారని వారు ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మోతాదుకు మించి బ్లాస్టింగ్ చేపట్టకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం మండల తహసీల్దార్ కవితకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు తుమ్మల సైదయ్య, సుందరి వీరరాఘవులు, మామిడి వెంకటేశ్వర్లు, కీతా రామారావు, చిట్టిబాబు, బొల్లేపల్లి శ్రీనివాస్, బొమ్మకంటి వెంకయ్య, ఎల్లావుల నారాయణ, ఆవుల సైదులు, ఇంద్ల వెంకటేష్, పాలెల్లి జంగయ్య, పెండెం ధనమూర్తి, జుట్టుకొండ శ్రీను, జుట్టుకొండ చిన్నబ్బాయి, కీత నాగరాజు, తెల్లపాటి నరేష్, ముత్తినేని సంజయ్ బాబు, సుంకరి మోహన్‌రావు, అమరగాని బక్కయ్య, బండారు బిక్షం, వెంకటేష్, నర్సింగ్ బుర్రయ్య, పాలెల్లి పెద్దముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలవైద్య చికిత్సకు భరోసా సియం సహాయనిధి

**నేరేడుచర్ల, జూలై 31, ప్రభాతవార్త:**



నిరుపేదల వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి భరోసా కల్పిస్తుందని నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి అన్నారు. బుధవారం నేరేడుచర్ల మున్సిపాలిటీలోని ఒకటవ వార్డులోని గుంజ అనూషకు 60,000 రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఆసుపత్రుల్లో పెద్ద మొత్తంలో ఖర్చు చేయాల్సి వచ్చినప్పుడు వారికి అండగా ముఖ్యమంత్రి సహాయనిధి దోహద పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, ఎస్‌కె భాష, కొణతం రాంరెడ్డి, బాదె నాగరాజు, మక్కల నాగయ్య, అలివేలు తదితరులు పాల్గొన్నారు.




## బిసిల 42 శాతం రిజర్వేషన్‌కు అన్ని పార్టీలు సహకరించాలి

**హుజూర్‌నగర్‌టౌన్, జూలై 30, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్రంలో బిసి సామాజిక వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొందేలా రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని సిపిఐ మాజీ మండల కార్యదర్శి, కల్లుగీత కార్మిక సంఘం నాయకులు పాలకూరి బాబు ఒక పత్రికా ప్రకటన ద్వారా కోరారు. తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన బిసి బిల్లును ఆమోదం కోసం తెలిపిన మద్దతు రాజ్యాంగ సవరణ జరిగే వరకు ఉండాలని పార్టీలు కోరారు. బిసి రిజర్వేషన్ కోరుతూ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద తలపెట్టిన తెలంగాణ బిసి మంత్రులు, ఎమ్మెల్యేల, ఎమ్మెల్సీల దీక్షకు మద్దతు పలకాలని ఈ సందర్భంగా ఆయన పార్టీలను కోరారు.

## నాటిన మొక్కలను సంరక్షించాలి

**మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి**

**నేరేడుచర్ల, జూలై 30, ప్రభాతవార్త:**



నాటిన మొక్కలను సంరక్షించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ యాదవల్లి అశోక్‌రెడ్డి కోరారు. 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 59వ బుధవారం 5,14 వార్డులలో మొక్కలు నాటిన సందర్భంగా మాట్లాడుతూ వాతావరణ సమతుల్యతకు పచ్చదన పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. స్థానిక 4,12,13 వ వార్డులలో తడి చెత్త , పొడి చెత్త మీద ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడం, డెంగ్యూ మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించాలని వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు విధి వ్యాపారులకు సిఐజి గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్‌పిలు సర్వే నిర్వహించారు. 4,12,13 వ వార్డులలో నల్లా కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను పట్టణ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు గాను స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు ఈ కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్‌పిలు, ప్రజాప్రతినిధులు, సమభావన సభ్యులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్టియుటిఎస్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు

**గరిడేపల్లి, జూలై 30, ప్రభాతవార్త:**



మండలంలోని వివిధ పాఠశాలల్లో పిఆర్‌టియుటిఎస్ ఆధ్వర్యంలో బుధవారం సభ్యత్వనమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మండలంలోని వేద పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల నుంచి సభ్యత్వాన్ని స్వీకరించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేసిన ఉపాధ్యాయులకు సంఘం ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గోదేశి దయాకర్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎర్ర కృష్ణారెడ్డి, బొంత సైదిరెడ్డి, మండల అసోసియేట్ అధ్యక్షులు సందీప్ కుమార్, జిల్లా కార్యదర్శి కీత వెంకటేశ్వర్లు, ప్రభాకర్, రాజశేఖర్, సాయిలు, వీరస్వామి, రవీందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మోటకొండూర్ నూతన ఎస్ఐ గా అశోక్

*మోటకొండూర్ జూలై 30 ప్రభాతవార్త*




మోటకొండూర్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా డి అశోక్ బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్సైగా పనిచేసిన నాగుల ఉపేందర్ యాదవ్ ఎల్బీనగర్ పోలీసు స్టేషన్ కు బదిలీ పై వెళ్లారు. ఈ సందర్భంగా ఎస్సై అశోక్ మాట్లాడుతూ మండలం లో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ నూతన చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తామని అన్నారు అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం , గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘ ఏర్పాటు చేస్తామని తెలిపారు ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యల తీసుకుంటామన్నారు. అనంతరం పోలీసు సిబ్బంది నూతన ఎస్సై ని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు

## సొంత నిధులతో సూచిక బోర్డుల ఏర్పాటు.



*.ఆలేరు జూలై 30 ప్రభాతవార్త*

ఆలేరు మండలం టంగుటూరు ప్రజలు ప్రయాణికులు ఇతర వాహనదారులు టంగుటూరు నుండి ఆలేరు, టంగుటూరు నుండి పెంబర్తి, టంగుటూరు నుండి పటేల్ గూడెం వరకు ఇతర గ్రామాల నుండి వచ్చే ప్రయాణికుల సౌకర్యం కోసం గ్రామ మాజీ ఎంపీటీసీ జూకంటి అనురాధ అనిల్ 30 వేల రూపాయల సొంత నిధులతో సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎలగందుల వెంకటేశ్వర్లు, జాలపు మాధవ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాహుల్ రెడ్డి , మాజీ ఉప సర్పంచ్ నీల రామన్న, భూపెల్లి కేశవులు, పిన్నింటి భాస్కర్ రెడ్డి, ఎలగందుల రామరుషి, ఎస్ డి. జాఫర్, ఇక్కిరి శ్రీహరి, కూరాకుల మల్లికార్జున్, సామల సత్య ఋషి, భూపేలి సామెలు, దూసరి పాండు, అందే రాములు, చింతకింది నర్సింహులు, దాసి ఏసురుషి, ఎలగందుల శివ, దూసరి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు సునిత పరామర్శలు



*తుర్కపల్లి, జూలై 30 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పార్వతీ భిక్షపతి, ములకలపల్లి గ్రామానికి చెందిన పిఎసిఎస్ డైరెక్టర్ దుంబాల రామచంద్రయ్య తల్లి దుంబాల ఎల్లమ్మ ఇటీవల మరణించడంతో వారి కుటుంబాలను బుధవారం ఆలేరు మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సాగర్ల పరమేష్ యాదవ్, పిఎసిఎస్ డైరెక్టర్ చెక్కల మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఇరగదీడ్ల శ్రీశైలం నాయకులు భూక్య రవీందర్ నాయక్, మాజీ సర్పంచులు హరి నాయక్, ఇమ్మడి మల్లప్ప, మేకల బాలకృష్ణ ,భాస్కర్ నాయక్, లచ్చిరాం, లక్ష్మీ నరసింహారెడ్డి, అంజిరెడ్డి, వంగరి రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## గర్భిణీలకు పోషకాహారం అందించాలి

*మేళ్లచెరువు జూలై 30 ప్రభాతవార్త*

మండలంలోని కందిబండ గ్రామంలో బుధవారం అంగన్వాడీ కేంద్రాలను మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా కోఆపరేటివ్ బ్యాంకుల అధికారి సూరవచల పద్మ పరిశీలించారు. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు పోషక ఆహారములు సక్రమంగా అందించాలని కోరారు. చిన్నారులకు విద్య, వైద్యం, పోషకాహారములు శ్రద్ధగా అందించాలని, పరిశుభ్రతను పాటించాలని, దోమలను నివారించాలని కోరారు. మూడు సంవత్సరాల వయసు గల చిన్నారులందరినీ అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని, గర్భిణీలు అందరు అంగన్వాడీ కేంద్రాలలో తమ పేర్లు నమోదు చేయించుకోవాలని, గ్రామంలో ఉన్న గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, అంగన్వాడీ కేంద్రాల సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాలలో ఎంపిడివో ఖాజా అజ్గర్అలీ,గ్రామ కార్యదర్శి షేక్ రషీద్, విమలాదేవి, అరుణకుమారి, తిరుపతమ్మ తో పాటు గర్భిణీలు,బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం...



*. ఆలేరు జూలై 30 ప్రభాతవార్త*

ఆలేరు మున్సిపల్ 6 వ వార్డు చెందిన వడ్డెర బస్తీ కాలనీకి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త, వడ్డెర సంఘం అధ్యక్షులు దండుగుల యాదగిరి ఇటీవల అనారోగ్యానికి గురై మంగళవారం సాయంత్రం తుది శ్వాస విడిచారు. బుధవారం విషయం తెలుసుకున్న మాజీ డిసిసిబి చైర్మన్, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్ రెడ్డి మృతి చెందిన యాదగిరి భౌతిక దేహం పై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం యాదగిరి కుటుంబ సభ్యులను ఓదార్చి , ప్రగాఢ సానుభూతి తెలుపుతూ మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా గొంగిడి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ బీ ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించారు. యాదగిరి అకాల మరణం బీఆర్ఎస్ పార్టీకి, కాలనీవాసులకు తీరని లోటు అని అన్నారు. ఈ పరామర్శలో మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, మంతపురి మాజీ సర్పంచ్ కర్రె ఎల్లయ్య, మాజీ కౌన్సిలర్ బేతి రాములు,జూకంటి ఉప్పలయ్య, జింకల రామకృష్ణ,దయ్యాల సంపత్,చిమ్మి శివమల్లు,అంగడి ఆంజనేయులు,ఆలేటి పాండు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బిజెపిలకు 42 శాతం బీసీ రిజర్వేషన్ పై చిత్తశుద్ధి లేదు: సునీత



*ఆలేరు, జూలై 30 ప్రభాతవార్త*

కాంగ్రెస్ బిజెపి పార్టీలకు బీసీలపై 42 శాతం రిజర్వేషన్ పై చిత్తశుద్ధి లేదని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆరోపించారు. బుధవారం ఆలేరు పట్టణం రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంపై కెసిఆర్ ను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని, అభివృద్ధిపై పట్టణ సమీక్ష సమావేశం నిర్వహించలేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్ధాల ప్రచారం చేస్తూ, ఇది ప్రజలను దృష్టి మళ్లిస్తున్నారని,రాష్ట్రంలో కులగణన రాజ్యాంగం ప్రకారం జరగలేదంటూ ఆ పార్టీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు వారి మూర్ఖత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. హైకోర్టు ఆదేశాలు, బీసీ రిజర్వేష న్ ను తొమ్మిదో షెడ్యూల్లో చేర్చకుండా, ఆర్డినెన్స్ రాకుండా రాజభవన్ పై ఒత్తిడి తెస్తూ బీజేపీ నేతలు బీసీ రిజర్వేషన్ అమలును అడ్డుకుంటున్నారని ఆరోపించారు. అనేక సంఘాలు 42!! శాతం రిజర్వేషన్ ఒత్తిడి తేవడం సంతోషమని, కాంగ్రెస్ బిజెపికి టిఆర్ఎస్ టార్గెట్ అని,, 42 శాతం బీసీ రిజర్వేషన్ ను బిఆర్ఎస్ పార్టీ స్వాగతిస్తున్నామని తెలిపారు. వారం రోజుల్లో రిజర్వేషన్ల బిల్లు ఆమోదం తెలిపితేనే కాంగ్రెస్ బీజేపీకి తెలంగాణలో భవిష్యత్తు ఉంటుందని, లేనిపక్షంలో ఆ పార్టీని బీసీలే రాజకీయంగా భూస్థాపితం చేస్తారని హెచ్చరించారు. అనంతరం సాయి గూడెం గ్రామానికి చెందిన చింతకాయ నరేష్ కుమారుని జన్మదిన వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, సెక్రటరీ జనరల్ కుండె సంపత్, మండల సెక్రెటరీ జనరల్ రచ్చ రామ్ నర్సయ్య, మాజీ వైస్ ఎంపీపీ కొరకుప్పల కిష్టయ్య,మాజీ ఎంపీటీసీ బింగి రవి, అశోక్, యూత్ అధ్యక్షులు ఐలి కృష్ణ, కాంతి మహేందర్,ఎండీ ఫయాజ్ పాల్గొన్నారు.




## జీవాలకు నీలి నాలుక మందు నివారణ టీకాల పంపిణి



*రాజాపేట, జూలై 30 ప్రభాతవార్త*

రాజపేట మండలంలోని బేగంపేట గ్రామంలో గొర్రెలకు నీలి నాలుక జబ్బు రాకుండా బుధవారం టీకాల పంపిణీ చేశారు. అదేవిధంగా గొర్రెల మేకల పెంపకదారులకు నీలి నాలుక జబ్బు, కాలిపుండు జబ్బు వర్షాకాలంలో వచ్చే అవకాశం ఉందని, గొర్రెల మేకల పెంపకదారులు కొట్టాలు, వాటి చుట్టూ ఉండే పరిసరాలు పరిశుభ్రంగా నీరు నిలబడకుండా చూసుకోవాలన్నారు. సాయంత్రం పూట ఆరున్నర ఏడు గంటల మధ్యకాలంలో గొర్రెల మేకల కొట్టాలలో ఆయిల్ ఆకుతో గాని వేపాకుతో గాని పొగ పెట్టి నీలి నాలుక జబ్బు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు . మేకల, గొర్రెల కొట్టాలలో ఫ్యాన్లు ఏర్పాటు చేసి దోమల కాటు నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు . వారానికి ఒకసారి కొట్టాలలో, పాకలలో పొడి సున్నం చల్లి జాగ్రత్త తీసుకోవాలని.ఈ విధంగా చేయడం వలన నీలి నాలుక జబ్బు, కాలిపుండు జబ్బును నివారించవచ్చని, అదేవిధంగా వర్షం వస్తున్నప్పుడు బురదలో గాని నీటిలో గాని గొర్రెలను మేకలను నడపకుండా జాగ్రత్త తీసుకోవాలని సూచించారు . గొర్రెల మేకల కాళ్ళు, గిట్టలు నోటి లోపల భాగము నాలుక పొటాషియం పెర్మాంగనేట్ ద్రావణంతో శుభ్రంగా కడిగి పసుపు గ్లిసరైన, బోరిక్ యాసిడ్ మిక్స్ చేసి మిశ్రమం తయారుచేసి నాలుక మీద నోట్లో భాగమంతా పూతలాగా రాయాలని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమం లో 493 గొర్రెలకు నీలి నాలుక టీకాలు ఇవ్వడం జరిగిందని డాక్టర్ చంద్రారెడ్డి చెప్పారు.ఈ ప్రోగ్రాం నందు రాజపేట మండల పశు వైద్యాధికారి డాక్టర్ యం. చంద్రారెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కే. గోపిరెడ్డి, అటెండర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## బీజేపి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి

*తుర్కపల్లి జూలై 30 ప్రభాతవార్త*



స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని బూత్ నెంబర్ 66,67 ,68,69 లో స్థానిక సంస్థల ఎన్నికల శక్తి కేంద్ర ఇన్చార్జిలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గడపగడపకు వివరిస్తూ స్థానిక సంస్థల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, ఆకుల సైదులు, బానోతు శత్రు నాయక్, ఆకుల భాస్కర్ ,బర్మా జంగయ్య, ఆకుల రమేష్ ,చాంద్ పాషా, కందుకూరి చలమయ్య, బోరెడ్డి పురుషోత్తం రెడ్డి, మేకల పాండు, తరుణి శ్రీహరి, ఎలగల భాను, కందుకూరి వేణు, వంశీ, ఆకుల లక్ష్మీ నరసయ్య ,రాకెల బాలరాజు, పాల్గొన్నారు

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం చేసే ధర్నాను విజయవంతం చేయాలి

*మోతె.. జూలై 30 ప్రభాత వార్త.*

.ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి జిల్లా కేంద్రంలో ఆగస్టు 5 న జరుగు ధర్నాను విజయవంతం చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యు.ఎస్.పి.సి నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మోతె, సిరికొండ , ఉర్లుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ఆయా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులతో కలిసి కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యు ఎస్ పి సి నాయకులు జి వెంకటయ్య, సిహెచ్ సింహాద్రి, డి.లాలు, డి కోటేశ్వరరావు మాట్లాడుతూ విద్యాశాఖలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని, పదోన్నతులు ,బదిలీలు



చేపట్టాలని గత రెండు సంవత్సరాలుగా ఉపాధ్యాయ ఉద్యోగుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కే గోపాలరావు, డి నరేందర్ ,ఏ. వెంకన్న , చాంప్ల, శ్రీనివాస్ , ఆనంద్ కిషోర్, రాంబాబు శ్రీనివాస్ చారి ,జి రమేష్ , కృష్ణ ,షఫీ, సంధ్యారాణి ,కవిత శ్రీదేవి, సురేష్, తదితరులు పాల్గొన్నారు




## విద్యార్థుల చైతన్యానికి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో యువ వికాస్ కార్యక్రమం ఏర్పాటు

*.నూతనకల్.. జులై 30 ప్రభాతవార్త.*



.మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ నూతనకల్ ఆధ్వర్యంలో బుధవారం యువ వికాస్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 8,9,10 తరగతులకు చెందిన 200 మంది విద్యార్థులు పాల్గొనగా మోటివేషనల్ స్పీకర్ లయన్ పూర్ణ శశికాంత్ విద్య, వ్యక్తిత్వ వికాసం, డ్రగ్స్ నిర్మూలన, భవిష్యత్తు లక్ష్యాలను చేరుకోవడానికి అవసరమైన మెలుకువలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మంచి అలవాట్లు, సమయపాలన, ఆత్మవిశ్వాసం అనేవి విజయానికి సోపానాలని వివరించారు. అనంతరం మండల విద్యాధికారి రాములు నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎంచుకున్న లక్ష్యాలను సాధించాలనే తపన విద్యార్థిదశ నుండే రావాలని తెలిపారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ బందు కృష్ణయ్య మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని క్రమశిక్షణతో ముందుకు సాగితే ఎలాంటి విజయాన్ని అయినా సాధించవచ్చు అని సూచించారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్ పర్సన్ లయన్ కొండపల్లి లక్ష్మారెడ్డి, లయన్ నాగార్జున రెడ్డి, ప్రధాన కార్యదర్శి లయన్ నాగం సుధీర్ రెడ్డి, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ లయన్ షేక్ నాగుల్ మీరా, ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, రామ్ కుమార్, ముంతాజ్ భాను, స్వాతి మాధవి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగును పంపిణీ చేసిన ఎమ్మెల్యే

*తిరుమలగిరి జూలై 30 ప్రభాతవార్త.*



తిరుమలగిరి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు బుధవారం నాడు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పేపర్లను లబ్ధిదారులకు అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లు తప్ప 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్క పేదవాడికి ఇల్లు ఇవ్వలేదని ఆయన అన్నారు డబల్ బెడ్ రూమ్ ల పేరుతో కాలయాపన చేసి ఏ ఒక్కరికి న్యాయం జరగలేదని ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం 500 కు గ్యాస్ రైతులకు రుణమాఫీ రైతు బీమా రైతు బంధు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేదవాడి పక్షాన ఉండేదే కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు ఈనాడు ఇందిరమ్మ ఇండ్లకు ఐదు లక్షలు ఇస్తున్నామని ఆయన చెప్పారు ప్రతి లబ్ధిదారుడు త్వరగా పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు మున్సిపాలిటీ మినహా మండలంలో 193 మంది లబ్ధిదారులకు ప్రొసిడింగ్లను అందజేశారు తిరుమలగిరి మండలంలోని 193 ఇందిరమ్మ ఇండ్లకు 9 కోట్ల 65 లక్షలు ఖర్చు చేస్తున్నామని చెప్పారు అదే కాకుండా ఈ మండలానికి రైతు రుణమాఫీ కింద 32 కోట్ల 80 లక్షలు ఇచ్చామన్నారు రైతు భరోసా కు 36 కోట్ల ఆరు లక్షలు రైతు బీమాకు మూడు కోట్ల 85 లక్షలు దాంతోపాటు సన్న వడ్లకు బోనస్ గా మూడు కోట్ల 71 లక్ష ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అందించిందని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో పిడి సిద్ధాంత డిపిఓ యాదగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సు జ చామంతి నరేష్ పిఎసిఎస్ చైర్మన్ పాలపు చంద్రశేఖర్ తాసిల్దార్ హరిప్రసాద్ ఎంపీడీవో లాజర్ మండల పార్టీ అధ్యక్షులు వై నరేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ జమ్మిలాల్ ప్రెస్ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య వివిధ మండలాల కార్యదర్శులు అధికారులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

*తుంగతుర్తి . జులై 30.ప్రభాతవార్త.*

పరిశుభ్రత పాటించాలని ఆరోగ్య విస్తరణ అధికారి రవికుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని సంగెం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించి మాట్లాడుతూ పాఠశాల యందు వర్ష కాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. వర్ష కాలంలో వర్షాలు పడడం వలన మన ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండడం వలన దోమల స్థావరాన్ని ఏర్పాటు చేసుకొని అవి కుట్టడం వలన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వ్యాధి గ్రస్తుల నుండి ఒకరి నుండి మరొకరికి కుట్టి వ్యాప్తి చెందుతాయని అన్నారు. వర్ష కాలంలో నీరు కలుషితం కావడం వలన, కలుషితమైన ఆహారం పదార్థాలు , ఈగలు వాలిన ఆహార పదార్థాలు తినడం వలన , టైఫాయిడ్, నీళ్ల విరేచనాలు, బంక విరేచనాలు, కలరా సంభవించే అవకాశం ఉన్నందున వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు. వేడి వేడి ఆహార పదార్థాలు



తీసుకోవాలని, నీళ్ళు కాచి వడబోసి త్రాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మోనిక, హెల్త్ అసిస్టెంట్స్ గాజుల సోమన్న, ఏఎన్ఎంలు మనీ ,నాగమణి ,ఆశాలు యాదమ్మ ,మాధురి, ప్రధానోపాధ్యాయుడు నర్సిరెడ్డి ,ఉపాధ్యాయులు జనార్ధన్, కృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య రణబేరీ మహాసభను విజయవంతం చేయాలి

*మద్దిరాల/ జూలై 30:ప్రభాత వార్త:*



ఆగస్టు మూడున హైదరాబాదులో జరిగే ఆర్యవైశ్య రాజకీయ రణభేరి మహాసభను విజయవంతం చేయాలని సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు అన్నారు బుధవారం మండల కేంద్రంలోఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మహంకాళి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన రాజకీయ రణభేరి సన్నాహక సమావేశాన్నీ నిర్వహించారు ఈ సందర్భంగా రణభేరి పోస్టర్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో ఆర్యవైశ్యుల సత్తా చాటాలని రణభేరి సభను మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న ఆర్యవైశ్య సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రమశిక్షణ సంఘం చైర్మన్ బండారు రాజా, కార్యదర్శి నూనె నాగన్న, జిల్లా ఉపాధ్యక్షులు తాటికొండ సీతయ్య, బ్రహ్మదేవర బిక్షం బ్రహ్మదేవర శ్రీనివాస్ జిల్లా సహాయ కార్యదర్శులు మహంకాళి. సోమయ్య, మహంకాళి సూర్యనారాయణ, తోట సురేష్ పోలిశెట్టి లింగమూర్తి ఉపాధ్యక్షులు శ్రీరామ్ కుమార్ ,కోశాధికారి. వంగపల్లి వెంకన్న, వంగపల్లి ఉప్పలయ్య, నోముల పాపారావు నోముల మహేష్ ,మహంకాళి రమేష్ పోలిశెట్టి శంకర్ తల్లాడ శ్రీనివాస్, దారం మోహన్, మహంకాళి. వీరేశం, మహంకాళి అజయ్ కుమార్ చల్లా శ్రీనివాస్ పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

*నల్లగొండ ప్రభాతవార్త జూలై 30:*

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు డిమాండ్ చేశారు. బుధవారంభారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ ప్రభుత్వ విద్యా పరిరక్షణ కై జూలై 30 నుంచి ఆగష్టు 6 వరకు నల్లగొండ జిల్లా వ్యాప్తంగా చేపట్టిన సైకిల్ యాత్ర జిల్లా కేంద్రంలో క్లాక్ టవర్ సెంటర్ లో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటుతున్నాయి తప్ప ఆచరణ గడప దాటడం లేదని అన్నారు. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 8158స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. రాష్ట్రంలో ప్రయివేట్ పాఠశాలలో చదువుకుంటున్న ఎస్సీ ఎస్టీ బీసీ పేద మధ్యతరగతి విద్యార్థుల చదువులు ముందుకి పోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం బకాయిలో వున్న బెస్ట్ అవైలబుల్ స్కూల్ బకాయి బిల్లులు సకాలంలో విడుదల చేయకుండా ప్రయివేటు పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ ఇవ్వం చదువు చెప్పలేమని విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో గిరిజన సంక్షేమ హాస్టల్ గిరిజన గురుకుల పాఠశాలలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అయి విద్యార్థులు పిట్టలా రాలిపోతున్నా ప్రభుత్వం కనీసం ఒక ప్రత్యేకమిటీ వేసి విద్యార్థుల ఆత్మ హత్యలపై ప్రభుత్వం దృష్టి సారించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోవిద్యారంగ సమస్యలు పరిష్కారం కావాలంటే తక్షణమే విద్యాశాఖ మంత్రి నియమించాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సైకిల్ యాత్రలు విద్యార్థుల దగ్గరికి వెళ్లి స్వయంగా విద్యార్థుల సమస్యలను అధ్యయనం చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం కోసం ఎస్ఎఫ్ఐ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారప్ నరేష్, ఖమ్మంపాటి శంకర్, ప్రభుత్వ సైదా నాయక్, కుంచం కావ్య, కోరే రమేష్, బుకింగ్ వేంకటేష్, మరుపాక కిరణ్, ముస్కు రవిందర్, స్పందన, సిరి, జగదీష్, జగన్ నాయక్, వీరర్నాకేష్, సాయి, నవదీప్ ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత పశు వైద్య శిబిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

*మోతె.. జూలై 30 ప్రభాత వార్త.*

.గ్రామాల్లో నిర్వహించే ఉచిత పశువైద్య శిబిరాలనురైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశు సంవర్ధక అధికారి డా.డి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండల లోని సిరికొండ గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత పశు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ పశువులకు వ్యాధులు సోకకుండా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం 41పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స , 476 పశువులకు సాధారణ చికిత్సలు, 372 పశువులకు నట్టల నివారణ మందులు, 207 పశువులకు పేల నివారణ మందులను అందించామని తెలిపారు. ప్రాథమిక పశువైద్య



కేంద్రంలో హరితహారం లో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగేంద్రబాబు డా. మమత ,డా. శ్రావణి, జె వివో నాగమ్మ , వి ఏ భాస్కర్, గోపాల మిత్రలు ,కృష్ణారెడ్డి ,వెంకట రెడ్డి,మల్లయ్య ,తదితరులు పాల్గొన్నారు




## గుండాల ఎస్ ఐ గా బాధ్యతలు స్వీకరించిన యం.తేజం రెడ్డి

*గుండాల, జులై 30 ప్రభాతవార్త*

: గుండాల ఎస్ఐ గా ఎం.తేజం రెడ్డి బాధ్యతలు స్వీకరించారు .గుండాలలో విధులు నిర్వహిస్తున్న ఎస్ ఐ జి.సైదులు హైదరాబాద్ గ్రీన్ ఫార్మ సిటీ పి ఎస్ కు బదిలీ అయ్యారు.



# ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు చేయించుకోవాలి

*చౌటుప్పల్, జూలై 30 ప్రభాతవార్త*

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు చేయించుకోవడం వల్ల తల్లికి, బిడ్డకు మేలు జరుగుతుందని మున్సిపల్ కమీషనర్ గుత్తా వెంకటరాంరెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అమ్మకు బరోసా కార్యక్రమంలో భాగంగా స్థానిక మార్కండేయ దేవాలయం సమీపంలో ఉన్న దడిపల్లి మమత గర్భిణీకి ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవం చేయించుకోవాలని కోరుతూ బుధవారం అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవం చేయించుకుంటే కలిగే ప్రయోజనాలు తదితరాలను వివరించారు. పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఎంసి కవిత, ఎంఎల్ఎస్పి ప్రణతి, ఎఎన్ఎం లక్ష్మీ, ఆశా వర్కర్లు లావణ్య, అంగన్‌వాడి టీచర్ హుహీన్ సుల్తానా, ఆర్పి పోలోజు హైమావతి, కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మండంలోని పలు గ్రామాల్లో కలెక్టర్ ఆదేశాల మేరకు గర్భిణీలకు అవగాహన కల్పించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమాలో ఎంపిడిఓ సందీప్‌కుమార్, ఎంపిఓ



ఊట్కూరు అంజిరెడ్డి, మండల వైద్యాధికారి డా॥కాటం రాజు, డా॥సంపత్‌కుమార్, డా॥నరేష్, సిడిపిఓ వెంకటరమణ, సిఐడిఎస్ సూపర్‌వైజర్ సువర్ణ, సూర్యకళ, శోబారాణి, హెచ్ఈఓ సత్యనారాయణ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు, అంగన్‌వాడి టీచర్లు తదితరులున్నారు.

## మచ్చ లచ్చయ్య సేవలు అభినందనీయం

*మిర్యాలగూడ. జూలై 30 ప్రభాతవార్త:*

మిర్యాలగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ముఖ్య కార్య నిర్వాహ ణ అధికారిగా పనిచేస్తున్న మచ్చ లచ్చయ్య సేవలు అభినందనీయం. 1985లో సహకార శాఖలో చిరుద్యో గి గా తమ ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించిన ఆయన నాలుగు దశాబ్దాలుగా అంచల ంచెలుగా ఎదిగి రైతుల సేవలో అను నిత్యం కొత్త పందాతో పనిచేస్తూ సహకార రంగ పటిష్టతకు కృషి చేశారు. రైతుల వాటాదనంతో పాటు జిల్లా సహకార బ్యాంకు అందిస్తున్న స్వల్పకాలిక దీర్ఘకాలిక రుణాలతో పాటు, రైతులకు రుణమాఫీ, మార్క్ ఫెడ్ సహకారంతో విత్తనా లు. ఎరువుల విక్రయాలు, ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వ హణ తదితర సేవలను రైతులకు అందించి జిల్లాలోని అగ్రగామి సొసైటీగా లాభాల బాటలో ఉంచిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. . ఆయన సేవలకు గుర్తింపుగా గతంలో జిల్లా పాలనాధికారిగా పనిచేసిన గౌరవ్ ఉప్పల్ చేతుల మీదుగా ఉత్తమ సీఈవోగా అవార్డును అందుకున్నారు.సహకార రంగంలో విశేష సేవలందించిన ఆయన ఉద్యోగ విరమణ సందర్భంగా స్థానిక పాక్స్ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ బంటు శ్రీనివాస్, సిబ్బంది ఆయన సేవలను కొనియాడారు.



## సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యునిగా పల్లె శేఖర్‌రెడ్డి

*చౌటుప్పల్, జూలై 30 ప్రభాతవార్త*



సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యునిగా చౌటుప్పల్‌కు చెందిన పల్లె శేఖర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వలిగొండలో జరిగిన సిపిఐ జిల్లా 4వ మహాసభల్లో శేఖర్‌రెడ్డి ఎన్నికయ్యారు. గత 25 సం.రాలుగా విద్యార్థి సంఘం, చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి, మండల కార్యదర్శిగా సిపిఐ పార్టీకి సేవలు అందించారు. ఆయన అందించిన సేవలను పరిగణలోకి తీసుకుని జిల్లా కార్యదర్శివర్గ సభ్యునిగా ఎంపిక చేశారు. కాగా తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం శక్తి వంచన లేకుండా పాటుపడతానన్నారు. తన ఎంపికకు సహకరించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జాతీయ కమిటీ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్సీ నెలికంటి సత్యం, సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, గోదా శ్రీరాములు తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## చౌటుప్పల్‌లో పశువుల అక్రమంగా తరలిస్తున్న లారీ పట్టివేత

*చౌటుప్పల్, జూలై 30 ప్రభాతవార్త*




చౌటుప్పల్ మున్సిపాలిటీలోని వలిగొండ క్రాస్ రోడ్డు వద్ద బొలెరో వాహనంలో అక్రమంగా పశువులను తరలిస్తున్నట్లు గుర్తించిన భజరంగ్ దళ్ కార్యకర్తలు బుధవారం పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ట్రాఫిక్ మోబైల్-1 పోఈసులు సంబధిత వాహనాన్ని అదుపులోకి తీసుకుని అందులో అక్రమంగా తరలిస్తున్న 9 ఆవులను గుర్తించారు. కోదాడ సంత నుంచి కొనుగోలు చేసి బహదూర్‌పురకు తరలిస్తున్నట్లు తెలిపారు. పట్టుబడిన గోవులను చల్లూరు గోశాలకు తరలించారు. ఈ మేరకు వాహన డ్రైవర్ సత్తు సందీప్(29)పై కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## కుట్టు మిషన్లు అందజేత

*మోతె . జూలై 30 ప్రభాత వార్త.*

.శ్రీ మాతా సేవా సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ వాస్తవ్యులు లైన్స్ క్లబ్ జిల్లా సెక్రటరీ ఎం. రమాదేవి రెడ్డి ద్వారా గిరిజా రెడ్డి స్వతహాగా బుధవారం మోతె మండల కేంద్రంలోని పద్మక్క ఉచిత కుట్టు శిక్షణ కేంద్రానికి రెండు కుట్టుమిషన్ల ను బహూకరించారు. శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లను అందజేశారు. కేంద్రం నిర్వాహకులు కుట్టు మిషన్ లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిర్వాహకులు వారిని శాలువులతో సన్మాని ంచారు. ఈ కార్యక్రమంలో సంస్థ జిల్లా అధ్యక్షులు కుసుమా విజయ, సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు పూసోజు పద్మ, రాధిక దేవులపల్లి తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యునిగా గాలయ్య

*సంస్థాన్‌నారాయణపురం, జూలై 30 ప్రభాతవార్త*

యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యునిగా బచ్చనగోని గాలయ్య రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలో సిపిఐ పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. త్వరలో నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పాటుపడతానన్నారు. తిరిగి రెండోసారి ఎన్నికయేందుకు సహకరించిన సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కమిటీ సభ్లుయు పల్లా వెంకట్‌రెడ్డి, సిపిఐ పార్టీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## అర్హులందరినీ సంక్షేమ పథకాలు

*సంస్థాన్‌నారాయణపురం, జూలై 30 ప్రభాతవార్త*



అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మాజీ సర్పంచు దోనూరి జైపాల్‌రెడ్డి అన్నారు. చిమిర్యాల గ్రామంలో నూతనంగా మంజూరు అయిన 31 రేషన్ కార్డులను ఆయన లబ్దిదారులకు అందజేశారు. ప్రజా పాలనలో అందరికి సంక్షేమ పథకాలు వర్తింపజేస్తామన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తదితర సంక్షేమ పథకాలు నిరంతరంగా కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చెర్కుపల్లి మమత, సుర్వి రాజుగౌడ్, కేసాని దిలీప్, సుర్రి ముత్యాలు, సుర్రి నరేష్, దౌల గణేష్, కృష్ణ, చంద్రయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల సంఖ్యను పెంచాలి

మిర్యాలగూడ జూలై 30 ప్రభాతవార్త

మిర్యాలగూడ ఆర్టీసీ డిపోలో కిలో మీటర్ రాబడి, ఆక్యుపెన్సీ రేట్ ను పెంచాలని నల్లగొండ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ కె.జానారెడ్డి అన్నారు. బుధవారం మిర్యాలగూడ ఆర్టీసీ డిపో లో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రావణమాసం సందర్భంగా ముందున్న మహా ఛాలెంజ్‌పై ముఖ్యమైన సూచనలు చేశారు. శ్రావణమాసం ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకు ముందుగానే సన్నాహాలు చేసుకోవాలన్నారు. ఛార్జీలు చెల్లించే ప్రయాణికుల సంఖ్యను మెరుగుపరచడం చాలా అవసరమన్నారు. ప్రతిష్టను కాపాడుకునే విధంగా, ప్రయాణికుల నుంచి వచ్చే ఫిర్యాదులపై సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. కండక్టర్లు, డ్రైవర్ల ప్రవర్తన ప్రయాణికుల పట్ల మర్యాదగా ఉండాలన్నారు. ముఖ్యంగా, అవఘాతాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా డిపోను ప్రమాద



రహిత డిపోగా నిలుపుకోవాలన్నారు. టూరిజం ప్యాకేజీ గురించి ఎక్కువగా ప్రజలకు వెళ్లే విధంగా ప్రచారం చేయాలని సూచించారు. సూచనలను అన్ని పాటించి డిపో కిలో మీటర్ కు ఆదాయం (ఇపికె)ఆక్యుపెన్సీ రేట్ ని పెంచేందుకు కృషి చేయాలన్నారు.

## నీలి నాలుక వ్యాధి పట్ల రైతులు అవగాహన కలిగి ఉండాలి

### .జిల్లా పశు వైద్యాధికారి మోతీలాల్

బీబీనగర్, జూలై 30 ప్రభాతవార్త:



రైతులు నీలి నాలుక వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా పశు వైద్యాధికారి మోతీలాల్ అన్నారు. బుధవారం మండలంలోని కొండమడుగు గ్రామంలో పశుశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నీలి నాలుక వ్యాధి టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆయనతోపాటు మండల పశువైద్యాధికారి ఉషా, సిబ్బంది బుచ్చయ్య, నరేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలి

### ఎమ్మెల్యే వేముల వీరేశం



నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూలై 30

నార్కెట్‌పల్లి పట్టణ కేంద్రానికి చెందిన అశోక్ స్వామి నూతనంగా ప్రతిష్టాపన చేసిన శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి అమ్మవారిని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం బుధవారం సతీసమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన దేవాలయంలో సతీసమేతంగా వచ్చి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా అమ్మవారి ఆజ్ఞ మేరకు భక్తులకు వివిధ రకాల సేవలు అందిస్తున్న అశోక్ స్వామి నూతన దేవాలయ నిర్మాణంతో భక్తులకు తమ ఇష్టదైవాన్ని ప్రత్యక్షంగా వేడుకునే అవకాశాన్ని కల్పించినందుకు సంతోషంగా ఉందన్నారు. అంతకుముందు నియోజకవర్గ ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. అంతకుముందు ప్రతిష్ట చార్యులు బేతోజు సత్యనారాయణ శాస్త్రి, అర్చకులు ఉత్తరపల్లి నరసింహ చార్యులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఘనంగా సన్మానం చేసి వేద ఆశీర్వచనం అందించారు. అమ్మవారి సన్నిధిలో ఎమ్మెల్యే వేముల వీరేశం పుష్ప దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

3 నెలల్లోనే : ఎమ్మెల్యే వేముల వీరేశం మండల ప్రజల అభివృద్ధిని కాంక్షిస్తూ శంఖుస్థాపన చేసిన 3 నెలల్లోనే గుడి నిర్మాణం పూర్తి చేసి విగ్రహ ప్రతిష్ట చేయడం చాలా విశేషం అని ప్రతిష్ఠాచార్యులు అన్నారు. ఆయనకు అమ్మవారి అను గ్రహ పూర్తిగా ఉన్నది అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజి గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, మాజీ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న ,పుల్లెల అచ్చాలు గౌడ్ జెరి పోతుల భరత్, అయ్యప్ప గుడి చైర్మన్ బెల్లి వెంకన్న ,మాండ్ర మాజీ సర్పంచ్ దొండ సౌమ్యరమేష్, సిద్దగోని స్వామి, బింగి కొండయ్య, జేరిపోతుల భరత్, గడ్డం పశుపతి, జాల సైదులు మంజుల, గురుజ రాములు, ప్రజ్ఞాపూరం సత్యనారాయణ, మాదాసు నరసింహ, సలీం, స్వామి, భక్తులు, గ్రామస్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రాణాల మీదికి తెచ్చిన ఈత సరదా

### ..ఎడమ కాల్వలో వ్యక్తి గల్లంతు

మిర్యాలగూడ. జూలై 30 ప్రభాతవార్త



ప్రమాదవశాత్తు సాగర్ ఎడమ కాల్వలో పడి మిర్యాలగూడ మండలం తక్కెళ్ళపాడుకు చెందిన చౌగాని శంకర్ (38) అనే వ్యక్తి మృతి చెందాడు. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకా రం...తక్కెళ్లపాడు కి చెందిన శంకర్ స్నేహితులతో కలిసి జగ్గతండ సమీపంలోని సాగర్ ఎడమకాలువ వద్దకు వెళ్లారు. శంకర్ కి ఈత రాక పోవడం తో మెట్లపై కూర్చోగా, మిగిలిన స్నేహితులు ఈత కొడుతున్నారు. ఆకస్మాత్తుగా శంకర్ మెట్లపై నుండి జారి కాలువలో పడిపోగా, గమనించిన స్నేహితుడు రాకేష్ అతనిని కాపాడే ప్రయత్నం చేయగా, శంకర్ అతన్ని గట్టిగా పట్టుకోగా ఇరువురు నీటి ప్రవాహానికి కొట్టుకుపోయారు. గమనించిన రైతులు రాకేష్ ను ఒడ్డుకు చేర్చగా, శంకర్ నీటి ప్రవాహ ఉధృతిలో గల్లంతయ్యాడు. మృతునికి భార్య ఇద్దరు సంతానం ఉన్నారు. ఈ సంఘటనపై ఎస్సై లక్ష్మయ్య ను వివరణ కోరగా ఈ సంఘటన పై ఇప్పటివరకు ఫిర్యాదు అందలేదని. మృతుని కోసం గాలింపు చర్యలు చేపట్టినట్టు చెప్పారు.

## చేయూత పెన్షన్ దారుల జిల్లా మహాసభ

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూలై 30

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ 6000, మరియు వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత, బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయూత పెన్షన్లను రూ.4000 పెంచాలని డిమాండ్ చేస్తూ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఆగస్టు 13 న హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో పెన్షన్ దారుల మహాగర్జనను విజయవంతం చేయడం కోసం ఆగష్టు 1 న మిర్యాలగూడలో చేయూత పెన్షన్ దారుల జిల్లా మహసభను నిర్వహిస్తున్నామని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరసాని గోపాల్ మాదిగ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించినవిహెచ్‌పిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు నక్క అశోక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నార్కెట్ పల్లి మండల ఇంచార్జ్ విహెచ్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరసాని గోపాల్ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం మాదిగల కోసమే ఏర్పడిన అనేక సామాజిక సమస్యల మీద పోరాటం చేస్తూ అన్ని వర్గాల ప్రజల పక్షాన నిలబడిందని అన్నారు. అందులో భాగంగానే ఆరోగ్యశ్రీ పథకం, వికలాంగులు, వృద్దులు, వితంతువులు ఇతర పెన్షన్ దారుల పెన్షన్లు పెంచాలని పోరాడి విజయం సాధించిందని అన్నారు. ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు, తెల్లరేషన్ కార్డులకు 6 కిలోల బియ్యం పెంపు, మహిళ అత్యాచారాల నిరోధానికి 36 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ అక్ట్ పునరుద్దరణ మొదలగు వాటి మీద పోరాడి పాలకుల మెడలు వంచి సాధించడం జరిగిందని అన్నారు. అదే విధంగా నేడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ.4000 నుండి రూ 6000 వరకు మరియు వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత, బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయూత



పెన్షన్లు రూ.2000/- నుండి రూ.4000/- పెంచాలని కండరాల క్షీణత కలిగిన వారికి రూ.15000/- పెన్షన్లు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. పెన్షన్ దారులకు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి 19 నెలల గడిచినా నెరవేర్చకుండా ఘోరంగా మోసం చేయడం జరిగిందని అన్నారు. అన్ని రకాల చేయూత పెన్షన్ లను పెంచాలని డిమాండ్ తో జరుగుతున్న ఉద్యమంలో భాగంగా ఆగస్టు 1 న మిర్యాలగూడలో చేయూత పెన్షన్ దారుల నల్లగొండ జిల్లా మహాసభను నిర్వహిస్తున్నామని ముఖ్య అతిథిగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పాల్గొంటారని అన్నారు. కావున ప్రతి గ్రామం నుండి చేయూత పెన్షన్ దారులు స్వచ్ఛందంగా కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నక్క కృష్ణ మాదిగ, నల్లబెల్లి రమేష్ మాదిగ, జిల్లా జిల్లా కోశాధికారి తుమ్మల లక్ష్మారెడ్డి ,మండల అధ్యక్షులు నక్క అశోక్ ,ఉపాధ్యక్షులు గడ్డం ఉపేందర్ ,ప్రధాన కార్యదర్శి చిక్కుల వెంకన్న ,విహెచ్పిఎస్ నాయకులు పైళ్ల ఆచ్చిరెడ్డి, శ్రీధర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ ప్రకారం అడ్మిషన్స్ విడుదల చేయాలి

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూలై 30

తెలంగాణ వ్యాప్తంగా అన్ని విశ్వవిద్యాలయాలు మరియు కళాశాలల్లో ఎస్సీ రిజర్వేషన్ల ప్రకారం అడ్మిషన్స్ విడుదల చేయాలని మాచర్ల సుధీర్ మాదిగ డిమాండ్ చేశారు. తెలంగాణ విద్యా కమిషన్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ యూనివర్సిటీలో నిర్వహించిన ప్రజా వినికిడి కార్యక్రమంలో భాగంగా విద్యా కమిషన్ చైర్మన్ ,సభ్యులు పాల్గొని విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. అందులో భాగంగా మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. గత మూడు దశాబ్దాలుగా అలుపెరుగని పోరాటం చేసిన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ సాధించడం జరిగింది, తెలంగాణ రాష్ట్రంలో ఏప్రిల్ 14/2025 నుండి ఎస్సీ వర్గీకరణ అమలులోకి వచ్చింది కానీ మాదిగలకు విద్యా రంగంలో అడ్మిషన్స్ లో మాదిగ విద్యార్థులకి అన్యాయం జరుగుతుంది కాబట్టి గురుకులాలు మొదలుకొని డిగ్రీ (దోస్త్), ఇంజనీరింగ్, బీటెక్, మెడికల్, అగ్రికల్చర్, పిహెచ్‌డి అడ్మిషన్స్ వరకు ఎస్సీ వర్గీకరణ ప్రకారంగా న్యాయ బద్ధంగా రిజర్వేషన్ల ప్రక్రియ అమలు చేయాలి అని విద్యా కమిషన్ ను కోరారు.



## మాజి సర్పంచ్‌ను పరామర్శించిన చిరుమర్తి

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూలై 30

మండలంలోని అక్కెనపల్లి గ్రామ మాజీ సర్పంచ్, మండల సీనియర్ రాజకీయ నాయకులు కసిరెడ్డి మనోహర్ రెడ్డి అనారోగ్యానికి గురై ఎల్బీనగర్ లోని మన్సూరాబాద్ నందు విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య బుధవారం ఆయనను కలుసుకుని పరామర్శించారు, వారి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కొండూరు శంకర్ గౌడ్, షాపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కర్నాటి ఉపేందర్ తదితరులు ఉన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

## .ప్రతి పేదవాడి కళ్ళలో ఆనందాన్ని చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

*.నూతనకల్.. జులై 30 తర్వాత వార్త..*



అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయ చేయడంతో పాటు ప్రతి ఒక్కరికి 6 కేజీల చొప్పున సన్న బియ్యం అందజేయడం,అర్హత కలిగిన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి పేదింటికలను నెరవేర్చి రాష్ట్రంలోని ప్రతి పేదవాడి కళ్ళలో ఆనందాన్ని నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై నూతన రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీచేసి మాట్లాడారు.గత పది సంవత్సరాలుగా ఏ ప్రభుత్వం పేద ప్రజలను పట్టించుకోలేదని, జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నాయకత్వంలో జిల్లాలో సన్నబియ్యం పంపిణీ, హుజూర్నగర్ లో నూతన రేషన్ కార్డులో పంపిణీ, తిరుమలగిరిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభించడం జరిగిందని గుర్తు చేశారు. అర్హులైన నిరుపేదలకు,ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పేదలకు రేషన్ కార్డులు, ఇల్లు లేని వారికి ఇండ్లు,విద్యార్థులకు మెస్ ఛార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచి అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు.ఇది పేదల ప్రభుత్వమని ఎప్పుడు పేదలకు అండగా ఉంటామని తెలిపారు.నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ మాట్లాడుతూ మండలంలో 1959 నూతన రేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగిందని,మొత్తం 6398 మంది నూతన రేషన్ కార్డు సభ్యుల పేర్లు నమోదు చేయడం జరిగిందని,అర్హులైన ప్రతి ఒక్కరూ రేషన్ కార్డు కొరకు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. అర్హులైన,నిరుపేద,ఇల్లులేని వారికి మండలంలో 280 మంది ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసినట్లు వారు తెలిపారు. దశలవారీగా 5 లక్షల రూపాయలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు.అనంతరం మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే మందుల సామేల్ శంకుస్థాపన చేశారు.తదుపరి దిర్శనపల్లి గ్రామంలో నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణు మాధవరావు,మండల స్పెషల్ ఆఫీసర్ యాదగిరి, మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ సిహెచ్ వెంకన్న, పిఎసిఎస్ చైర్పర్సన్ నాగం జయసుధ,తహసిల్దార్ శ్రీనివాసరావు,ఎంపీడీవో సునీత, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి,ఆయా శాఖల అధికారులు,సిబ్బంది, రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేయాలి

*మోత్కూర్ జులై 30 ప్రభాతవార్త*



ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు కోరారు. మున్సిపాలిటీ పరిధిలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు బుధవారంస్వయంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ను స్వయంగా కలిసి పరిశీలించారు. ప్రతి కుటుంబానికి సురక్షితమైన నివాసాన్ని కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఇందిరమ్మ పథకం ద్వారా ఇండ్లు పొందినలబ్ధిదారులు వేగంగా పూర్తి చేయాలని కోరారు పనులు పూర్తయిన వెంటనే బిల్లులు సమర్పించి వెంటనే మీ ఖాతాలో జమఅవుతాయని ఆయన

# ప్రత్యేకప్రజావాణి ద్వారా జవాబీ దారితనం పెరుగుతుంది

## ఎమ్మెల్యే బిఎల్ఆర్


*మిర్యాలగూడ. జులై 30 ప్రభాతవార్త:*



ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ఏజెండాగా నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రజా వాణి కార్యక్రమం ద్వారా అధికారుల్లో జవాబు దారి తనం పెరుగుతుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) అన్నారు. బుధవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణన్ అమిత్ మాలేపాటి, వివిధ శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో రైతులకు అవసరమైన యూరియా కొరత రాకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. వ్యవసాయ అవసరాలకు మాత్రమే యూరియాని వినియోగించాలని, బ్లాక్ మార్కెటు, కృత్రిమ కొరత సృష్టించిన ఇతర వినియోగిస్తే చర్యలు తప్పు అన్నారు. ప్రతి బుధవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో నియోజకవర్గంలో గల అన్ని మండలాల్లోని ప్రజలు వివిధ సమస్యలపై అర్జీలు సమర్పిస్తారని, వాటిని 15 రోజుల్లోగా పరిష్కరించే విధంగా కృషి చేయాల న్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజా, రైతు సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలన్నారు. గత పాలకుల కంటే భిన్నంగా ప్రస్తుత ఖరీఫ్ సాగవసర కొరకు జులై నెలలోనే సాగునీరు అందించామ న్నారు. అధికారులు ప్రజాప్రతినిదులు ప్రజ సేవకులుగా సామాజిక సేవ దృక్పథంతో పని చేయాలని, అందుకు తల ముందు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంద న్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు. ఎం వి ఐ వీరస్వామి. ఇన్చార్జి ఏ డి ఏ ధీరావత్ సైదా నాయక్. ఎంపీడీవో శేషగిరి శర్మ. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి.వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లక్ష తులసి పూజ

## ఆండాళ్ గోష్ఠి భక్త బృందం ఆధ్వర్యంలో బదరి నారాయణ జయంతి వేడుకలు



*సూర్యాపేట టౌన్, జూలై 30, ప్రభాతవార్త:*

కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం బదరీ నారాయణ తిరునక్షత్ర వేడుకలు ఆండాళ్ గోష్టి భక్త బృందం ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలచార్యులు స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి సహస్రనామాలతో లక్ష తులసి పూజ నిర్వహించారు ఈ సందర్భంగా లోకానికి అష్టాక్షరీ మంత్ర ప్రదాత అయిన నారాయణోడి పుట్టినరోజు ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతున్నదని పట్టణంలోని అష్టాక్షరి మంత్ర దీక్ష పొందిన భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని సహస్రనామాలతో స్వామివారికి లక్ష తులసి పూజ నిర్వహించారు అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలు అన్నప్రసాదాలు అందజేశారు. నేడు సుదర్శన మహా యాగంనేడు శ్రీ సుదర్శన జయంతిని పురస్కరించుకొని ఆలయంలో ఉదయం 10 గంటల నుండి శ్రీ సుదర్శన మహాయాగాన్ని నిర్వహిస్తున్నట్లు వేణుగోపాలాచార్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి తరించవలసిందిగా వారు కోరారు.

# గర్భిణీలు ప్రభుత్వ వైద్య సేవ లను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు

*మోత్కూరు, జూలై 30 ప్రభాతవార్త:*

గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న మందులను, టీకాలను వినియోగించుకుంటూ, సమయానికి మంచి ఆహారాన్ని తీసుకుంటే పుట్టబోయే బిడ్డ , తల్లి బలంగా ఉంటారని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.బుధవారం మోత్కూరు మండలం కేంద్రంలో గర్భిణి గంధం సమ్మక్క కు ఆయన అమ్మకు భరోసా కిట్ అందజేశారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గర్భిణీ సమ్మక్క తో ఆప్యాయంగా మాట్లాడి, ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సమయానికి భోజనం చేస్తున్నావా? మందులు వేసుకుంటున్నావా? అంటూ అడిగి తెలుసుకున్నారు. గర్భధారణ సమయంలో శ్రద్ధ తీసుకోవాలని, సమయానికి ఆహారం తీసుకుంటే పుట్టబోయే శిశువు ఆరోగ్యంగా పుతాడని తెలిపారు. వారి కుటుంబ పరిస్థితుల్ని అడిగి తెలుసుకున్న, ఈ సమయంలో మానసిక ఒత్తిడులు లేకుండా ఉండాలని సూచించారు. కుటుంబానికి అవసరమైన పోషకాహారాన్ని అందించేందుకు న్యూట్రిషన్ కిట్‌ను వారికీ అందజేశారు. అనంతరం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం చేసుకోవడం పూర్తి స్థాయిలో ఆరోగ్యకరమైన అనవసర ఖర్చులు లేకుండా జరుగుతుందన్నారు.. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సమయంలో తల్లి, బిడ్డకు అవసరమైన మందులు, టీకాలు ఉచితంగా అందించబడతాయని తెలిపారు. కాన్పు తర్వాత 102 వాహన సేవ ద్వారా తల్లిని బిడ్డతో కలిపి ఇంటి వద్ద దింపే సదుపాయం కూడా ఉందని వివరించారు. ఆహార పదార్థాలపై కలెక్టర్ గర్భిణి కి అవగాహన కల్పించారు. మెంతికూర, తోటకూర, పుంటికూర వంటి ఆకుకూరలను పప్పుతో కలిపి వారానికి కనీసం రెండు సార్లు తినాలని చెప్పారు. అలాగే గ్లాస్ పాలు, కొబ్బరి ముక్కలు (ఎండినవి లేదా తాజా), పల్లీలు బెల్లంతో కలిపి, ఖర్జూరాలు, డ్రైఫ్రూట్స్ తీసుకోవాలని సూచించారు. హిమోగ్లోబిన్ శాతం తక్కువగా ఉన్నప్పుడు డాక్టర్ సూచన మేరకు ఐరన్ ట్యాబ్లెట్స్ , ఇంజక్షన్ రూపంలో తీసుకోవడం సూచించారు. ఈ రకమైన ఆహారం ద్వారా గర్భిణికి శారీరకంగా, మానసికంగా ఎదుగుదల ఉంటుందని,. కాన్పు అయిన తర్వాత ఒక గంటలోపు ముర్రు పాలను తప్పకుండా ఇవ్వాలనే అంశంపై కూడా గర్భిణికి అవగాహన కల్పించారు. ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు సూచించారు. తద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందడంతో పాటు తల్లి బిడ్డల ఆరోగ్యం పదిలంగా తెలియచేసారు. అదేవిదంగా అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు తరచూ గర్భిణుల ఇండ్లను సందర్శించి గర్భిణి స్త్రీల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని వారికీ తగిన సలహాలు మరియు సూచనలు ఇవ్వాలన్నారు.కలెక్టర్ వెంట జిల్లా వైద్య శాఖ అధికారి మనోహర్, సంబంధిత అధికారులు ఉన్నారు.



# సైబర్ నేరాల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



మోటకొండూర్ జూలై 30 ప్రభాతవార్త

సైబర్ నేరాల పట్ల మండల ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై అశోక్ అన్నారు మండల పరిధిలో ని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో చౌరస్తా వద్ద బుధవారం ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు యువతకు వాహనదారులకు, బాటసారులకు సైబర్ నేరా లు,డ్రగ్స్, సీసీ కెమెరాలు, మూఢనమ్మకాలు తదితర అంశాలపై అవగాహన నిర్వ హించారు.ప్రజలంతా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎట్టి పరిస్థితుల్లో మొబైల్ లో ఓటీపీలు ఇతరులకు షేర్ చేయరాదని, గ్రూపుల్లో



వచ్చే లింకుల పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. రద్దీగా ఉండే ప్రదేశాలలో దొంగల బెడద ఉండే అవకాశం ఉన్నందున ప్రయాణికులు బాటసారులు అప్రమత్తంగా ఉండాలని బ్యాగులు తదితర సామాగ్రి జాగ్రత్తగా భద్రపరచుకోవాలని సూచించారు. మండలంలోని యువత డ్రగ్స్,చెడు వ్యసనాలు, ఆన్లైన్ బెట్టింగ్ బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని, ప్రతి గ్రామంలో మీరే వాలంటీర్లుగా ఉంటూ గ్రామంలో అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా బాధ్యతగా చూసుకోవాలనీ ఏదైనా జరిగితే పోలీసు వారికి సమాచారం ఇచ్చి వారికి సహకరించాలని కోరారు. వాహనదారులు ప్రయా ణించేటప్పుడు హెల్మెట్ ధరించా లని, వాహన పత్రాలు దగ్గర ఉంచు కోవాలని, ఎట్టి పరిస్థితుల్లో మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. మండలానికి ప్రశాంతవాతా వరణంలో ఉంచ డానికి నాతో పాటు మండల పోలీసు సిబ్బంది ఎప్పుడు అందుబాటులో ఉంటుందని మీ గ్రామంలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనిపించిన,అవాంఛనీయ సంఘటనలు జరిగిన పోలీసువారికి సమాచారం ఇచ్చి సహకరించాలని అత్యవసర పరిస్థి తులలో100,112 టోల్ ఫ్రీ సేవలు వినియోగించు కోవాల న్నారు. ఈ కార్యక్ర మంలో పోలీస్ సిబ్బంది జాన్ రెడ్డి, మధు, చారి, ప్రదీప్, గ్రామ ప్రజలు గుర్రాల రవి,గుర్రాల మల్లయ్య ,యువత ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

# ..దోమలపై యుద్ధం మా సంకల్పం, పరిసరాల శుభ్రతకు సమష్టిగా నడుము కడదాం...

తల్లాడ,జూలై 30, ప్రభాతవార్త :

మండలంలోని నారాయణపురం గ్రామంలో శానిటేషన్ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్ చందు నాయక్ పాల్గొన్నారు నారాయణపురం గ్రామంలో ప్రతి గృహమును సందర్శించి నీటి నిల్వల ప్రాంతంలో ఆయిల్ బాయిల్ వేయించటం జరిగినది అదేవిధంగా నీటి నిల్వల ప్రాంతంలో టెమోఫస్ ద్రావణమును పిచికారీ చేయించడం జరిగినది ప్రజలకు ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు ఉంచుకున్నట్లయితే వాటిలో దోమలు గుడ్లు పెట్టి లార్వాలు ద్వారా దోమల యొక్క సంఖ్య విపరీతంగా పెరుగుతుందని తెలియజేసినారు ప్రతివారము నీటి నిల్వలను ధ్వంసం చేయనట్లయితే లార్వాలో డింభకాలు పెద్ద దోమలుగా వృద్ధి చెంది ప్రజలను కాటు వేయడం ద్వారా మలేరియా డెంగ్యూ లాంటి జబ్బులు వస్తాయని తెలియజేసినారు ఎప్పటికప్పుడు మన ఇంటి పరిసరాలలోని నీటితొట్లను కొబ్బరిబొండాలను ప్లాస్టిక్ సీసాలను ,టైర్లను, వాడిన కూలర్లను, జాడీలు రోళ్ళు మొదలైన వాటిలో నీరు నిల్వ ఉన్నట్లయితే దోమల వృద్ధి చెందుతాయని తెలిపినారు నీటిమడుగులలో ఆయిల్ బాల్స్ లేదా గాంబూషియా చేపలను వేసినట్ల యితే నీటిలో పెరిగే దోమల లార్వాలను గుడ్లను తినడం ద్వారా వాటి యొక్క ఉత్పత్తిని తగ్గించవచ్చని తెలియజేయడం జరిగినది డాక్టర్ చందు నాయక్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను సందర్శించి వైద్యులతో మాట్లాడి అటెండెన్స్ రిజిస్టర్ వ్యాధినిరోధక టీకాల నిల్వల కేంద్రం ను పరిశీలించినారు

# ప్రకృతికి మూలమైన దేవతలే చెట్లు

.. చెట్లను దైవిక శక్తిగా భావించాలి

.. జిల్లా కో ఆపరేటివ్ బ్యాంకుల అధికారి పద్మ



మేళ్లచెరువు జూలై 30 ప్రభాతవార్త

మండలంలోని కందిబండ గ్రామంలో బుధవారం వన మహోత్సవ కార్యక్రమాలలో మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా కోఆపరేటివ్ బ్యాంకుల అధికారి సురావచల పద్మ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ ప్రకృతికి మూలమైన దేవతలే చెట్లు అని, చెట్లను దైవికశక్తిగా భావించాలని అ న్నారు. మండలంలోని 14 గ్రామపంచాయితీల పరిధిలో 1 లక్ష 54 వేల 693 మొక్కలను నాటాలని, శ్రద్ధగా పెంచాలని కోరారు. వన మహోత్సవ కార్యక్రమాలకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, మహిళ సంఘాలు, సమభావన సంఘాలు, అన్ని గ్రామాల ప్రజలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, మొక్కలను నాటాలని, పెంచాలని కోరారు. ఈ కార్యక్రమాలలో ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ, ఎంపివో కుదుముల జగదీష్‌కుమార్,ఏపివో కన్నెకంటి శైలజ,గ్రామ కార్యదర్శి షేక్ రషీద్‌తోపాటు గ్రామ పంచాయితీ, ఉపాధిహామీ సిబ్బంది, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధిలో విద్యార్థుల పాత్ర పెరగాలి






హుజూర్‌నగర్‌టౌన్ జూలై 30 ప్రభాతవార్త

దేశాభివృద్ధికి అవసరమైన శక్తిగా విద్యార్థుల పాత్ర పెరగాలని గురూజీ శ్రీత్రివిక్రమానందచార్యులు అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలోని ఎండిఆర్ హైస్కూల్‌లో విద్యార్థులకు మానసిక వికాసం, మోటివేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ శాస్త్ర, సాంకేతికరంగ ప్రగతి దేశాభివృద్ధి కి ఎంత అవసరమో సామాజిక విలువలు, నైతికత ఉన్న యువత కూడా అంతే అవసరమని అన్నారు. విద్యతోపాటు క్రీడల్లో పాల్గొనటం వల్ల శారీరక, మానసిక ఉల్లాసం ఉంటుందని, ప్రతిరోజు కొంత సమయం క్రీడలకు కేటాయించాలన్నారు. గురువులను, తల్లిదండ్రులను గౌరవిస్తూ తాము అభివృద్ధి చెం దుతూ దేశాభివృద్ధికి కృషి చేయాలన్నారు. దేశం అందించిన అనేక సేవలను పొంది మేధావులుగా మారి కొంత మంది ఇతర దేశాలకు వెళ్లి ధనం కోసంపని చేయడమేగాకుండా ఈ దేశాభివృద్ధికి తమ వంతు సేవ అందించాలన్నారు. ఎండిఆర్ విద్యాసంస్థల చైర్మన్ మేరెడ్డి దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాలు, ఆశయాలతో చదివి బంగారు భవిష్యత్ వైపు అడుగులు వేయాలని విద్యార్థులకు సూచించారు. ప్రిన్సిపల్ నలబోలు భూపాల్‌రెడ్డి మాట్లా డుతూ ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులు అందిస్తున్న విద్యను తమ ప్రగతికి బాటగా మరల్చుకొని కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో నర్సిరెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# బిసిల 42 శాతం రిజర్వేషన్‌కు అన్ని పార్టీలు సహకరించాలి

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 30 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో బిసి సామాజిక వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొందేలా రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని సిపిఐ మాజీ మండల కార్యదర్శి, కల్లుగీత కార్మిక సంఘం నాయకులు పాలకూరి బాబు ఒక పత్రికా ప్రకటన ద్వారా కోరారు. తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన బిసి బిల్లును ఆమోదం కోసం తెలిపిన మద్దతు రాజ్యాంగ సవరణ జరిగే వరకు ఉండాలని పార్టీలు కోరా రు. బిసి రిజర్వేషన్ కోరుతూ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద తలపెట్టిన తెలంగాణ బిసి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల దీక్షకు మద్దతు పలకాలని ఈ సందర్భంగా ఆయన పార్టీలను కోరారు.

# సనాతన ధర్మ పరిరక్షణే ధర్మ జాగరణ సమితి లక్ష్యం



నేరేడుచర్ల, జూలై 30,ప్రభాతవార్త:

సనాతన ధర్మ పరిరక్షణ ధర్మ జాగరణ సమితి లక్ష్యమని ఆ సంస్థ జిల్లా బాధ్యులు మామిడి చంద్రశేఖర్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక శివాలయంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి ధర్మ జాగరణ కార్యకర్తల శిక్షణ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ సనాతన హిందూ ధర్మ ప్రచారం చేస్తూ మత మార్పిడులు ఆపడం,మారిన వారిని తిరిగి స్వధర్మం లోకి తీసుకొని రావడం ముఖ్య పనిగా సంస్థ పనిచేస్తుందని అన్నారు. మొదట పట్టణంలోని వీధులలో సీతారామాంజనేయ చిత్రపటాల తో నిర్వహించిన ఊరేగింపుకు విశేష స్పందన లభించింది.ఈకార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 40 మండలాల నుండి కార్యకర్తల తో పాటు జిల్లా అధ్యక్షుడు నందుల లక్ష్మీనరసింహశాస్త్రి,కార్యకర్తలు బంటు శ్రీనివాస్,నర్రి నాయక్, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు మా శెట్టి మోహన్, సతీష్, వీరవెల్లి కోటేశ్వరరావు, గెల్లి శ్రీనివాస్‌రావు, చామకూరి వీరయ్య,గంధశావయ్య, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సబ్ సెంటర్ ను తనిఖీ చేసిన కేంద్ర ప్రభుత్వ అధికారులు



గరిడేపల్లి,జూలై 30, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సబ్ సెంటర్ ను బుధవారం కేంద్ర ప్రభుత్వ అధికారి డాక్టర్ పర్వీన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ కార్యక్రమాలకు సంబంధించిన రికార్డులను, రిపోర్టులను ఆమె పరిశీలించారు.జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంతో పాటు మాత శిశు సంరక్షణ కార్యక్రమాల కు సంబంధించిన రికార్డులను ఆమె పరిశీలించారు. అనంతరం సబ్ సెంటర్ పరిధిలోని కొంతమంది ఇళ్లకు వెళ్లి బిపి, షుగర్ మందులు వాడుతున్న వారిని, టీబి మందులు వాడుతున్న వారిని కలిసి మందులు అందుతున్న తీరును, వైద్య ఆరోగ్య సిబ్బంది అందిస్తున్న సేవల పై ఆమె అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ప్రస్తుత సీజన్లో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ వి నరేష్, డిపిఓ ఉమా, ఎన్ సి డి కోఆర్డినేటర్ సాంబశివరావు, హెల్త్ సూపర్వైజర్ అంజయ్య గౌడ్, ఏఎన్ఎం కవిత, బాలకృష్ణ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాలలో సమస్యలు పరిష్కరించాలి

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 30 ప్రభాతవార్త



జిల్లాలో ఉన్న ప్రభుత్వ సాంఘిక, బిసి, గిరిజన సంక్షేమ వసతి గృహాలలో అవరి ష్కృతం గా ఉన్న సమస్యలను పరిష్కరించి పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల చదువులకు ప్రభుత్వం సహకరించాలని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మీసాల వీరబాబు కోరారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలోని ఎస్టీ బాలుర హాస్టల్‌ను నాయకులతో కలిసి అక్కడ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ వసతి గృహాలలో టాయ్‌లెట్లు, పారిశుద్ధ్యం సమస్యలతోపాటు విద్యార్థులకు కావలసిన వసతులు కల్పించాలని నూతన భవన నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరాల నరేష్, శంకర్,కృష్ణ,సాయి పాల్గొన్నారు.